విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు పోటీగా నిలుస్తున్నాయి. తల్లికి వందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, విద్యార్థి మిత్ర, 100 రోజుల యాక్షన్ ప్లాన్, 50 రోజుల సంకల్ప్ కార్యక్రమాలు ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేశాయి.



ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



మంగళవారం 30.06.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 69 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


# షైనింగ్ స్టార్లే మా బ్రాండ్ అంబాసిడర్లు!



**తాడేపల్లి (జర్నలిస్ట్ ఫైల్)** : ఇప్పుడు మనం బెస్ట్ టీచర్లను సింగపూర్, ఫిన్ లాండ్ కి పంపుతున్నాం. అక్కడ ఉన్న బెస్ట్ ప్రాక్టీసెస్ రాష్ట్రంలో అమలు చేస్తున్నాం. నా కోరిక ఒక్కటే. భవిష్యత్తులో దేశం మొత్తం ఏపీ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ గురించే మాట్లాడాలి. వచ్చే ఏడాది రెండు లక్షల మంది ప్రైవేట్ నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలి, షైనింగ్ స్టార్లే మా బ్రాండ్ అంబాసిడర్లని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గత ఏడాది పదోతరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాలు కనబర్చిన విద్యార్థులను పాఠశాల విద్యాశాఖ తరపున మంత్రి లోకేష్ తాడేపల్లిలోని సిఎస్ఆర్ ఫంక్షన్ హాలు వేదికగా ఘనంగా సత్కరించారు. 55మంది టెన్త్ షైనింగ్ స్టార్లకు....రూ. 30వేలు ప్రైజ్ మనీ, మెడల్, సర్టిఫికేట్, 61మంది ఇంటర్మీడియట్ షైనింగ్ స్టార్లకు ల్యాప్ ట్యాప్, మెడల్ అందజేశారు.

**మీరు గెలిచారు, నన్ను గెలిపించారు** : ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... షైనింగ్ స్టార్స్... మిమ్మల్ని చూసిన తర్వాత నాకు అబ్దుల్ కలాం గారు చెప్పిన ఒక మాట చెప్పాలనిపించింది. నిద్రలో కనిపించేది కల కాదు... కల మిమ్మల్ని నిద్రపోనివ్వదు. నిద్రపోకుండా మీరు పడిన కష్టం మిమ్మల్ని షైనింగ్ స్టార్స్ గా నిలబెట్టింది. మీరు గెలిచారు...నన్ను గెలిపించారు. మన విద్యావ్యవస్థను గెలిపించారు. మీరు పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొచ్చారు. మీకు తక్కువ మార్కులు వస్తే నాకు సీఎం గారు తక్కువ మార్కులు వేస్తారు. షైనింగ్ స్టార్స్ ఎక్కువ మార్కులు తెచ్చుకున్నారు. నాకు ఎక్కువ మార్కులు పడేలా చేసారు. మీ పెర్ఫార్మెన్స్ వల్ల మంత్రిగా నా గౌరవంతోపాటు 2లక్షలమంది టీచర్ల గౌరవం కూడా పెరిగింది. గతంలో ప్రభుత్వ స్కూళ్లంటే చిన్నచూపు ఉండేది. చరిత్ర తిరగరాసిన ఘనత మీ అందరిది. జులైలో మెగా పిటిఎం నిర్వహిస్తాం. మొదటి పిటిఎంలో ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తెస్తానని చెప్పా. మీ అందరి కృషి, కష్టంతో ఆ మాటను సుసాధ్యం చేశా.

**విద్యాశాఖ వ్యవసాయం లాంటిదే!** : విద్యాశాఖ వ్యవసాయం లాంటిది, చాలా కష్టమైంది. ఫలితాలు వెంటనే రావు. ప్రతిరోజు నీళ్లు పోయాలి, ఎరువు వేయాలి, పంట చేతికొచ్చినపుడు రైతులకు కలిగిన ఆనందం ఈరోజు నాకు కలుగుతోంది. ఇంకా కష్టపడాలి, పనిచేయాలి, కలసికట్టు సరికొత్త చరిత్ర సృష్టించాలి. ఈరోజు విద్యార్థులు రాసిన డ్రీమ్ వాల్, గ్రాటిట్యూడ్ వాల్స్ చూశాను. విద్యార్థులు డాక్టర్, ఇంజనీర్, ఐఎఎస్ అవుతానని రాశారు. ఏ ఒక్కరూ రాజకీయ నాయకుడ్ని అవుతా, సమాజాన్ని మారుస్తానని రాయలేదు. యువత రాజకీయాల్లోకి వచ్చి సమాజంలో మార్పు సాధించాలని కోరుకుంటున్నా. మొదటి సారి ప్రభుత్వ పాఠశాలల పిల్లల ఫోటోలు పేపర్ అడ్వర్టైజ్మెంట్ లో

- దేశం మొత్తం ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ గురించే మాట్లాడాలి
- వచ్చే ఏడాది 2లక్షలమంది ప్రైవేటు నుంచి ప్రభుత్వ స్కూళ్లకు రావాలి
- విద్యార్థికోణం నుంచే విద్యాశాఖలో సంస్కరణలు చేపట్టాం
- ప్రభుత్వ స్కూళ్లలో సీట్లకు రికమండేషన్ అడిగే రోజులు వచ్చాయి
- షైనింగ్ స్టార్స్ సత్కార కార్యక్రమంలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్




2లో

## రైతుకు భరోసా... వ్యవసాయానికి పునర్వైభవం

- రైతు ఆదాయం పెంపే ప్రభుత్వ లక్ష్యం
- విత్తన కంపెనీల బకాయిలు చెల్లించి సరఫరా గాడిలోకి
- ప్రత్యేక యాప్‌తో ఎరువుల పంపిణీలో పారదర్శకత
- 20 రోజుల్లో 15 లక్షల ఎరువుల బస్తాల పంపిణీ
- 3 లక్షలకుపైగా కౌలు రైతులకు యాప్ ద్వారా ప్రయోజనం
- ఉద్యాన పంటలు, పాడిపరిశ్రమపై దృష్టి పెట్టాలి
- రైతు అభ్యున్నతే సీఎం చంద్రబాబు లక్ష్యం



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్)** : రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, రైతుకు భరోసా కల్పించి, వ్యవసాయ రంగానికి పునర్వైభవం తీసుకురావడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం గుంటూరులో లాంఫాం నందు గల ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని పొలంలో ఎద్దుల అరక దున్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వ్యవసాయానికి తొలి పండుగ అయిన ఏరువాకను గుంటూరులో నిర్వహించడానికి ప్రత్యేక కారణం ఉందని, రైతాంగానికి గుంటూరు జిల్లాతో అవినాభావ సంబంధం ఉన్నందున ఈ కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర జనాభాలో దాదాపు 66 శాతం మంది వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఆధారపడి జీవిస్తున్నారని, అందువల్ల వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో తీవ్రంగా దెబ్బతిన్న వ్యవసాయ రంగాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రెండేళ్లలో గాడిలో పెట్టగలిగాం. రైతుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్ అనుసంధానం వంటి అన్ని అంశాల్లో ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టింది. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతు ఆదాయం పెంచడమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ సంకల్పం అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వ్యవసాయం, నీటిపారుదల వంటి కీలక రంగాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించారు. రైతు భరోసా కింద సంవత్సరానికి రూ. 7,500 ఇవ్వడం మినహా రైతుకు ఉపయోగపడే అనేక పథకాలను నిలిపివేశారని, విత్తన కంపెనీలకు వందల కోట్ల రూపాయల బకాయిలు పెట్టి విత్తన సరఫరా వ్యవస్థను దెబ్బతీశారని అన్నారు. గత ప్రభుత్వ బకాయిలను దశలవారీగా చెల్లించి, 2లో...


## రతనాల సీమగా రాయలసీమ



- మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్)** : కూటమి ప్రభుత్వ హయాంలో రాయలసీమను కరువు, వలసల ప్రాంతంగా కాకుండా పారిశ్రామిక, వ్యవసాయ, ఉద్యానవన అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. సోమవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత 24 నెలల్లో రాష్ట్రానికి రూ. 5.33 లక్షల కోట్లకు పైగా పారిశ్రామిక పెట్టుబడులు రాగా, అందులో దాదాపు మూడో వంతు రాయలసీమకే దక్కిందన్నారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ తయారీ యూనిట్, డీఆర్‌డీఓ ఏఎంసీఏ ప్రాజెక్టు, రిలయన్స్ సోలార్ ప్రాజెక్టు, మిగతా 2లో...

## రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది



అన్నదాతలకు ఏరువాక పున్నమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

**తెనాలి (జర్నలిస్ట్ ఫైల్)** :దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలకు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఏరువాక పున్నమి శుభాకాంక్షలు తెలిపారు. జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి సందర్భంగా రైతులు భూమిని, పశుసంపదను పూజించి ప్రకృతితో అనుసంధానం అయ్యే ఏరువాక పండుగ భారతీయ వ్యవసాయ సంస్కృతికి ప్రతీక అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా విడుదల చేసిన సందేశంలో ఆయన మాట్లాడుతూ, పాడి పంటలతో రైతుల ఇళ్లు సిరిసంపదలతో కళకళలాడాలని ఆకాంక్షించారు. ప్రకృతిని ఆరాధించే గొప్ప సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తూ భూమిని, పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.

వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. మిగతా 2లో...

## తక్షణమే శస్త్రచికిత్స అవసరం..




**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్)** : జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ముంబయిలో వైద్యపరీక్షలు చేయించుకున్నారు. గత కొంతకాలంగా భుజాలకి సంబంధించిన రొటేటర్ కఫ్ గాయం, రెండు భుజాలకి చెందిన కండరాలు పూర్తిగా చిట్లడంతో ఆయన ఇబ్బందిపడుతున్నారు. దీంతో వైద్య పరీక్షల నిమిత్తం ముంబయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రికి పవన్ వెళ్లారు.

పవన్‌ను పరీక్షించిన వైద్యులు.. రెండు కండరాల్లో గాయం తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు నిర్ధరించారు. దీనికి తక్షణమే శస్త్రచికిత్స అవసరమని సూచించారు. అధికారిక కార్యక్రమాలు ముగించుకుని మళ్లీ వస్తానని వైద్యులకు పవన్ తెలిపారు. డిప్యూటీ సీఎం వెంట ఆయన సతీమణి అన్నా కొణిదెల ఉన్నారు.

## అమరావతి ప్రైడ్ ఫర్ ఏపీ- ప్రైడ్ ఫర్ ఇండియా

- ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో భాగమైనందుకు గర్వించండి
- నిర్దేశిత గడువులోగా రాజధాని నిర్మాణాలు పూర్తి కావాలి
- రాజధాని పనులపై ప్రతీ 2 నెలలకు ఒకసారి సమీక్ష
- అమరావతి నిర్మాణ కాంట్రాక్టు సంస్థలతో సీఎం చంద్రబాబు



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్)** :యావత్ దేశం గర్వించే రాజధాని నగరంగా అమరావతిని నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. హైదరాబాద్ ప్లస్‌గా అమరావతి నిర్మాణం జరగాలని అన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ నగర నిర్మాణంలో కాంట్రాక్టు సంస్థలు కూడా భాగస్వాములు కావాలని సీఎం పిలుపునిచ్చారు. రాజధాని నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అమరావతిలో నిర్మాణ పనుల పురోగతిపై సచివాలయంలో కాంట్రాక్టు సంస్థలతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. నిర్దేశిత గడువు కంటే ముందే నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచనలు మిగతా 2లో...

## ప్రభుత్వ సేవలు మరింత సులభతరం

- మనమిత్ర ద్వారా ఫిర్యాదుల స్వీకరణ
- ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- జిల్లాల్లో క్షేత్రస్థాయి పర్యటనకు సర్క్యులర్ జారీ చేసినట్లు తెలిపిన అధికారులు



3లో

## విశాఖ భాగస్వామ్య సదస్సు వినూత్నంగా..!

- నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు
- ముందుగా ఐదు ప్రాంతీయ సదస్సులు.. పెట్టుబడులతోపాటు నాలెడ్జ్ షేరింగ్‌పైనా ప్రత్యేక దృష్టి
- దేశ విదేశాల్లో రోడ్‌షోలు.. జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులకు ఆహ్వానం ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశం

3లో

## డిజిటల్ వైద్య సేవల్లో ‘సంజీవని’ గేమ్ ఛేంజర్

జాతీయ ఆరోగ్య వేదికలో ‘ఆంధ్రప్రదేశ్ సంజీవని’ పై చర్చ

- 11 కోట్ల ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులతో ఏపీ అగ్రస్థానం
- 904 మొబైల్ మెడికల్ యూనిట్లతో ‘సిటిజన్ హెల్త్ స్క్రీనింగ్’
- ప్రతి వ్యక్తికి 41 రకాల వైద్య పరీక్షలు.. ‘సంజీవని’తో ముందస్తు ఆరోగ్య హెచ్చరికలు
- ఆగస్టు నుంచి రాష్ట్రవ్యాప్తంగా ‘సంజీవని’ విస్తరణ
- రాష్ట్రంలో డిజిటల్ వైద్య సేవల విస్తృతిని వివరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్
- పలు ఆరోగ్య సూచికల్లో ఆంధ్రప్రదేశ్ ముందంజ




**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్)** : రాష్ట్రంలో వ్యాధుల నివారణ, నియంత్రణ దిశగా గేమ్ ఛేంజర్ కానున్న ‘సంజీవని’ పథకం ఇతర రాష్ట్రాల దృష్టిని ఆకర్షించింది. ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంరక్షణ మండలి సమావేశానికి హాజరైన రాష్ట్రాల ఆరోగ్య శాఖా మంత్రులకు ‘సంజీవని’ పథకం గురించి రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ సోమవారంనాడు వివరించారు. అనంతరం...పలువురు మంత్రులు ఈ పథకం గురించి వివరాలు తెలుసుకున్నారు.

**సంజీవని- గేమ్ ఛేంజర్** : వ్యాధులు సోకిన అనంతరం చికిత్సను అందించే సాంప్రదాయ విధానం నుండి(రియాక్టివ్) వ్యాధుల నివారణకు (ప్రివెంటివ్) దిశగా సమగ్ర మార్పునకు ‘సంజీవని” పథకం ఒక ‘గేమ్ ఛేంజర్’ కానున్నదని మంత్రి సత్యకుమార్ యాదవ్ సమావేశంలో వివరించారు. డిజిటల్ వైద్య సేవలను అట్టడుగు స్థాయికి అందుబాటులోకి తెచ్చి వైద్య సేవల్ని పొందడంలో ప్రస్తుతం గ్రామీణ, మిగతా 3లో...

## రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది



(మొదటి పేజీ తరువాయి)

ఇందులో భాగంగా అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకాల ద్వారా రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసి వారికి ఆర్థిక భరోసా కల్పించామని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం, అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను రైతులు ధైర్యంగా అధిగమించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సూచనలు, వ్యవసాయ నిపుణుల సలహాలను పాటిస్తూ ఆధునిక, ప్రకృతి అనుకూల సాగు పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అన్నదాతల అభ్యున్నతికి అవసరమైన అన్ని చర్యలు కొనసాగుతాయని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు.

## రతనాల సీమగా రాయలసీమ

(మొదటి పేజీ తరువాయి)

అదానీ హైడ్రో ఎనర్జీ ప్రాజెక్టు, డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు రాయలసీమలో ఏర్పాటు అవుతున్నాయని, వీటి ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని చెప్పారు.

సాగునీటి రంగంలో కూడా కూటమి ప్రభుత్వం వేగంగా పనులు చేపట్టిందని మంత్రి పేర్కొన్నారు. హంద్రీ--నీవా సహా పలు సాగునీటి ప్రాజెక్టుల కోసం రెండేళ్లలోనే రూ.12,484 కోట్లకు పైగా వ్యయం చేసినట్లు తెలిపారు. రాయలసీమను లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో దేశంలోనే అతిపెద్ద ఉద్యానవన కేంద్రంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, డ్రిప్ ఇరిగేషన్‌కు మళ్లీ ప్రాధాన్యం కల్పించి ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులకు సబ్సిడీతో పరికరాలు అందిస్తున్నామని వివరించారు.

వైఎస్సార్‌సీపీ పాలనలో పరిశ్రమలు, పెట్టుబడిదారులు రాష్ట్రాన్ని వీడే పరిస్థితి ఏర్పడిందని, భూవివాదాలు, రాజకీయ వేధింపుల కారణంగా పారిశ్రామిక అభివృద్ధి దెబ్బతిందని బీసీ జనార్ధన్ రెడ్డి ఆరోపించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, పారిశ్రామిక అనుకూల విధానాలతో మళ్లీ దేశ, విదేశాల నుంచి పెట్టుబడులు ఆకర్షితమవుతున్నాయని అన్నారు. రాయలసీమలో పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యానవన రంగ అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి, రైతులకు స్థిరమైన ఆదాయం కల్పించి ఈ ప్రాంతాన్ని నిజమైన "రతనాల సీమ"గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## అమరావతి ప్రైడ్ ఫర్ ఏపీ- ప్రైడ్ ఫర్ ఇండియా

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చారు. ప్రస్తుతం రూ.50,999 కోట్ల విలువైన పనులు కాంట్రాక్టు సంస్థలకు అప్పగించామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. హౌసింగ్, ట్రంక్ ఇన్ ఫ్రా, ఎల్పీఎస్ ఇన్ ఫ్రా, సహా అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్ల లాంటి ఐకానిక్ భవనాల నిర్మాణ ప్రాజెక్టులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పనులు వేగంగా చేసేందుకు అవసరమైన మానవ వనరులు, యంత్రాలు ఇతర సామాగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం 26,924 మంది కార్మికులు, 5,140కి పైగా భారీ యంత్రాలు నిర్మాణ పనుల్లో నిమగ్నమైనట్టు మంత్రి నారాయణ సీఎంకు వివరించారు. నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకమూ లేకుండా కొండవీటి వాగు, పాలవాగు ప్రవాహాలు సజావుగా సాగేందుకు వీలుగా వాటిని వెడల్పు చేస్తున్నామని మంత్రి తెలియచేశారు. దీనిపై స్పందించిన సీఎం భవిష్యత్ నగరంగా నిర్మిస్తున్న అమరావతి నిర్మాణంలో పని చేశామన్న బ్రాండ్ ను కాంట్రాక్టర్లు సంపాదించేలా పనులు చేపట్టాలని సూచించారు. కొందరు వ్యక్తులు కావాలని లిటిగెంట్లుగా మారి రాజధాని పనుల్ని అడ్డుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారని .. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళ్లాలని సీఎం స్పష్టం చేశారు. కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల నివాసాలు, రహదారులు, మౌలిక సదుపాయాలతో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్ల నిర్మాణాలపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దేశవ్యాప్తంగా వివిధ పుణ్య క్షేత్రాలు, నదుల నుంచి పవిత్రమైన మట్టి, నీళ్లు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని పునీతం చేశామని.. గత పాలకులు ఐదేళ్ల పాటు రాజధాని నిర్మాణాన్ని ఆపేశారని సీఎం అన్నారు. గడచిన రెండేళ్లుగా అమరావతి నిర్మాణాన్ని మళ్లీ గాడిలో పెట్టామన్నారు. అత్యుత్తమ నివాసయోగ్య నగరంగా నిర్మాణం చేస్తున్న అమరావతిలో భాగస్వాములం అయ్యామన్న ఆలోచనతో కాంట్రాక్టు సంస్థలు పనిచేయాలని సీఎం సూచించారు. పనులు పూర్తి అ-య్యాక రాజధాని నిర్మాణాల ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానిస్తామని సీఎం తెలిపారు. నిర్మాణ పనుల వేగంతో పాటు నాణ్యత పై కూడా ఎక్కడా రాజీ లేకుండా చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ భవనాలు ఐకానిక్ నిర్మాణాలుగా ఉండాలని పేర్కొన్నారు. అమరావతికి పేరు తెచ్చేలా ఈ భవనాలను నిర్మించాలన్నారు.

## ఉద్యోగుల కేటాయింపుల చర్చలకు అన్ని రిజిస్టర్డ్ సంఘాలను ఆహ్వానించాలి

○ ఏపీ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్

**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రెసిడెన్షియల్ ఆర్డర్-2025 అమలు, క్యాడర్ స్ట్రెంత్ విభజన, ఉద్యోగుల కేటాయింపుల ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో అన్ని రిజిస్టర్డ్ సేవా సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు నల్లపల్లి విజయ్ భాస్కర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మెమో, ముసాయిదా మార్గదర్శకాల మేరకు ఈ నెల 30న మధ్యాహ్నం 3 గంటలకు శాఖాధిపతులతో రిజిస్టర్డ్ సర్వీస్ అసోసియేషన్ల సమావేశాన్ని ఏర్పాటు చేయడాన్ని అసోసియేషన్ స్వాగతించింది. అయితే క్యాడర్ విభజన, ఉద్యోగుల బదిలీలు, కేటాయింపులు వంటి కీలక అంశాలపై ఎలాంటి అపోహలకు తావు లేకుండా ఉండాలంటే గుర్తింపు పొందిన అన్ని రిజిస్టర్డ్ సేవా సంఘాలను చర్చలకు ఆహ్వానించాలని కోరింది.

క్షేత్రస్థాయిలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, సీనియారిటీ అంశాలు, ఇతర సేవా సంబంధిత ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లేందుకు అన్ని సంఘాలకు సమాన అవకాశం కల్పించాలని అసోసియేషన్ సూచించింది. అలాగే జూలై 1న స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీలు, సెక్రటరీలతో జరిగే ఉన్నతస్థాయి సమావేశానికి ముందే ఉద్యోగ సంఘాల నుంచి అభిప్రాయాలు, సూచనలు సేకరించి వాటిని తుది మార్గదర్శకాల్లో పొందుపరచాలని కోరింది.

లక్షలాది మంది ఉద్యోగుల భవిష్యత్తు, వారి సర్వీసు అంశాలతో ముడిపడి ఉన్న ప్రెసిడెన్షియల్ ఆర్డర్ అమలు ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని, జూన్ 30న జరిగే చర్చలకు ఉద్యోగుల తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న అన్ని రిజిస్టర్డ్ సంఘాలను ఆహ్వానించి వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షుడు నల్లపల్లి విజయ్ భాస్కర్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# షైనింగ్ స్టార్లే మా బ్రాండ్ అంబాసిడర్లు!

(మొదటి పేజీ తరువాయి)

చూసినప్పుడు నాకు చెప్పలేని ఆనందం కలిగింది. ఈరోజు చాలా గర్వంగా ఉంది. ప్రైవేటు నుంచి ప్రభుత్వ పాఠశాలలకు 1.06లక్షలమంది వచ్చారు. ఆ క్రెడిట్ అంతా ఇక్కడున్న షైనింగ్ స్టార్లదే.



**నా డ్రీమ్ ను మీరు సాకారం చేశారు :** ఏపీకి బ్రాండ్ అంబాసిడర్ మన సిబిఎన్ గారు. ప్రభుత్వ పాఠశాలలకు షైనింగ్ స్టార్స్ బ్రాండ్ అంబాసిడర్లు. మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది. మీ సక్సెస్ స్టోరీ ఏంటో తెలుసుకోవాలనే ఈ ప్రోగ్రాం ఏర్పాటు చేసాను. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా గవర్నమెంట్ స్కూల్స్ ను తయారు చెయ్యాలని టార్గెట్ పెట్టుకొని పనిచేస్తున్నాం. నేను ఫస్ట్ టైమ్ మెగా పిటిఎం పెట్టినప్పుడు చెప్పాను. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు ఎలాంటి ప్రకటనలు ఇస్తాయో అలానే ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులు సక్సెస్ కూడా సెలబ్రేట్ చేస్తానని చెప్పారు. నా డ్రీం మీరు సాకారం చేసారు. మీ ఫోటోలతో ప్రకటన ఇచ్చాం. ప్రభుత్వ పాఠశాలల్లో స్కూళ్ల కోసం ఎమ్మెల్యేల రికమెండేషన్ కోరే రోజు వస్తుందని అసెంబ్లీ సాక్షిగా చెప్పా. మంగళగిరి నియోజకవర్గంలో ఒక అభివృద్ధి కార్యక్రమానికి వెళితే ఒక తల్లి నాతో నిడమర్రు స్కూలులో సీటు కావాలని గొడవపడింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు ఇలాగే తయారు కావాలన్నది ప్రభుత్వ లక్ష్యం. జీవితంలో బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్యుకేషన్. మెటీరియల్ గా సాధించినవి ఏదో ఒకరోజు మనవద్ద నుంచి పోవచ్చు. మనవద్ద నుంచి ఎవరూ తీసుకెళ్లలేనిది విద్య.

**ప్రభుత్వ స్కూళ్లలో నో అడ్మిషన్ బోర్డులు :** ఇప్పుడు గవర్నమెంట్ స్కూళ్లలో నో అడ్మిషన్ బోర్డులు చూసే రోజు వచ్చింది. షైనింగ్ స్టార్స్ విజయం వెనుక టీచర్ల కృషి ఉంది. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంది. 100 రోజుల యాక్షన్ ప్లాన్ ఉంది. ఎవరైనా ఒక సబ్జెక్ట్ లో వీక్ గా ఉంటే స్పెషల్ కేర్ తీసుకున్నారు. ఫైనల్ గా ఎగ్జామ్స్ లో అద్భుతమైన ఫలితాలు సాధించారు. ఈ ఫలితం వెనుక ఎంతో మంది కష్టం ఉంది. ఇదంతా ఒక్కరోజులో అవ్వలేదు... ఒక నెలలో అవ్వలేదు... విద్యా వ్యవస్థలో మార్పు తీసుకురవడానికి నాకు రెండేళ్ళు పట్టింది. నేను విద్యామంత్రి అయినపుడు పలువురు సౌకర్యాల గురించి అడిగారు. అందరూ హార్డ్ వేర్ బాగుంటే చాలు అనుకుంటారు.. హార్డ్ వేర్ అంటే బిల్డింగ్స్, ఫ్యాన్లు, టాయిలెట్స్. వాటితోపాటు సాఫ్ట్ వేర్ కూడా ముఖ్యమే. సాఫ్ట్‌వేర్ అంటే నాణ్యమైన విద్య. మంత్రిగా బాధ్యత తీసుకున్న మొదటి రోజు నుండే నేను ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ -- లీప్ మిషన్ స్టార్ట్ చేశాను, లీప్ యాప్ తెచ్చాం. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో స్టూడెంట్ కిట్ తెచ్చాం. విద్యాశాఖలో రాజకీయ రంగులు ఉండకూడదని నిర్ణయం తీసుకున్నా. గతంలో టెక్ట్స్ బుక్ లో ముఖ్యమంత్రి, మంత్రి, అధికారుల సందేశాలు ఉండేవి, వాటన్నింటినీ తీసేశాం.

**విద్యార్థుల కోణం నుంచే సంస్కరణలు :** నేను తీసుకొచ్చిన ప్రతి సంస్కరణ విద్యార్థుల కోణంలో ఆలోచించి తీసుకున్నాం. విద్యార్థులను సెంటర్ ఆఫ్ యూనివర్స్ గా పెట్టుకొని పని చేసాం. వన్ క్లాస్ వన్ టీచర్ గేమ్ ఛేంజర్ గా తీసుకున్నాం. ఇప్పుడు 10వేల స్కూళ్లలో వన్ క్లాస్ వన్ టీచర్ ఇంప్లిమెంట్ చేస్తున్నాం. కరిక్యులం మార్చాం. డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ గారి పేరుతో స్టూడెంట్ కిట్ ఇస్తున్నాం. డొక్కా సీతమ్మ గారి పేరుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. విద్యార్థులు మధ్యాహ్న భోజనం ఇంకా ఇంప్రూవ్ చేయాలని విద్యార్థులు రాశారు. మొదటి పిటిఎం బాపట్లలో జరిగింది. పిల్లలు తిన్న భోజనమే సిఎం తిన్నారు. ఆరోజు ముఖ్యమంత్రి పిల్లలకు పెట్టే భోజనం క్వాలిటీ మార్చాలన్నారు. ఈరోజు ఫైన్ రైస్ తెచ్చాం, కడప కలెక్టర్ ఆధ్వర్యంలో స్మార్ట్ కిచెన్ తెచ్చాం. సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని కేంద్రం కూడా ప్రోత్సహిస్తోంది. ఇంకా ఇంప్రూవ్ చేసే బాధ్యత తీసుకుంటాం. త్వరలో రాష్ట్రం మొత్తం సెంట్రలైజ్డ్ కిచెన్స్ ఏర్పాటు చేస్తున్నాం. ఈ సంవత్సరం మిల్లెట్ చిక్కీ ప్రవేశపెట్టాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నాం. మెగా డిఎస్సీ నిర్వహించి 16వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం. నో బ్యాగ్ డే అమలుచేసి విద్యార్థి ఆల్ రౌండ్ డెవలప్ మెంట్ కోసం కృషి చేస్తున్నాం. పాసివ్ లెర్నింగ్ నుంచి యాక్టివ్ లెర్నింగ్ కు మార్చడానికి క్లిక్కర్ టెక్నాలజీ తీసుకొచ్చాం. త్వరలో ఎఐ ట్యూటర్ ను కూడా తీసుకొస్తున్నాం. సంస్కరణల వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో గతఏడాది పదోతరగతి ఉత్తీర్ణతాశాతం 72.8శాతం నుంచి 78.39 శాతానికి పెరిగింది.

**విలువలులేని సమాజం ప్రమాదకరం :** విలువలు లేని సమాజం దేశానికి ప్రమాదం. నైతిక విలువలు నేర్పడం చాలా ముఖ్యం. అందుకే చాగంటి కోటేశ్వర్ రావు గారిని విలువ ఆధారిత విద్యకి సలహాదారుగా నియమించాం. ఆయన చెప్పిన ఒక మాట నాకు బాగా గుర్తు ఉండిపోయింది. అమ్మకు చెప్పలేని పని చేయొద్దు. వినడానికి చాలా సింపుల్ గా ఉంది. కానీ, చాలా పవర్ ఫుల్ అది. ఒక పనిచేసే ముందు ఇది మన అమ్మకి చెప్పగలమా లేదా అని ఆలోచించుకుంటే సమాజంలో చాలా మార్పు వస్తుంది. ఇంకొక ముఖ్యమైన విషయం మహిళల్ని గౌరవించడం. కేవలం చట్టాల వల్ల రక్షణ రాదు. మార్పు ఇంటి నుండి మొదలు కావాలి. ఇప్పటికి కొంతమంది మహిళల్ని అవమానించే మాటలు మాట్లాడుతున్నారు. గాజులు తొడుక్కున్నావా, చీరకట్టుకున్నావా, అమ్మాయిలా ఏడవొద్దు. ఇలాంటి మాటలు ఎవరైనా మాట్లాడితే ఆపమని గట్టిగా చెప్పండి. మహిళల్ని గౌరవించడం చిన్నప్పటి నుండే నేర్పిస్తున్నాం. మెగా పీటీఎం జరిగినప్పుడు తల్లికి వందనం చేస్తున్నాం.

**పాఠశాలల్లో నో పాలిటిక్స్ :** నేను విద్యాశాఖ మంత్రి అయ్యినప్పుడు తీసుకున్న మొదటి నిర్ణయం పాఠశాలల్లో రాజకీయాలు వద్దు. బ్యాగ్ మీద నో బొమ్మ...బెల్ట్ మీద నో బొమ్మ...గుడ్డు మీద నో బొమ్మ...స్కూలులో నో బొమ్మ... నాకు ఫోటో పిచ్చి లేదు. టెక్ట్స్ బుక్స్ లో కూడా నా ఫోటో లేదు.. సీఎం గారి ఫోటో లేదు. రాజకీయ కార్యక్రమాలకి ఇప్పుడు స్కూళ్లలో పర్మిషన్ ఇవ్వడం లేదు. మీరు లైఫ్ లో చాలా సవాళ్లు ఎదుర్కొంటారు. నా లైఫే మీకు బెస్ట్ ఎగ్జాంపుల్. మార్పు మన ఇంటి నుంచే మొదలు కావాలి. కలసికట్టుగా ముందుకు తీసుకెళ్తేనే సమాజంలో మార్పు వస్తుంది. మార్పుకు మీరు దివిటీలు కావాలి. మీ జీవన ప్రయాణంలో అనేక సవాళ్లు వస్తాయి. అందుకు నేనే ఉదాహరణ. ఇదే నియోజకవర్గంలో 2019లో పోటీచేసి 5300 ఓట్లతో ఓడిపోయా. తొలిరోజు బాధ, ఆవేదన కలిగాయి. రెండోరోజు నుంచి కసి పెంచాయి. అయిదేళ్లు కష్టపడి పనిచేశా, 91వేల మెజారిటీతో గెలిపించారు. 1985 తర్వాత గెలవని నియోజకవర్గం ఇది. నేను కోరుకుంటే మరో నియోజకవర్గానికి వెళ్లొచ్చు. చాలెంజ్ గా తీసుకున్నాను.

**ప్రతివిద్యార్థిపై ప్రభుత్వ ఖర్చు చేస్తోంది :** జీవితంలో కష్టాలు వస్తాయి, అధిగమించే శక్తి కూడా దేవుడు మనకు ఇస్తాడు. తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు పడి మిమ్మల్ని చదివిస్తున్నారు. దయచేసి ఇది మరువద్దు. జీవన ప్రయాణంలో అనేక దెబ్బలు తగులుతాయి. ఫెయిల్ అంటే ఫస్ట్ ఎటెంప్ట్ ఇన్ లెర్నింగ్. తప్పును ఎంత త్వరగా సరిదిద్దుకుంటామన్నదే ముఖ్యం. విద్యార్థులు ఒక సబ్జెక్టు ఫెయిలైతే ఆత్మహత్య చేసుకుంటున్నారు. దీనివల్ల తల్లిదండ్రులు ఎంత బాధపడతారో ఆలోచించాలి. జీవితంలో అనేక ఎదురు దెబ్బలు తగులుతాయి. కష్టపడటానికి ప్రత్యామ్నాయం లేదు. దేశం కోసం ప్రధాని మోడీజీ ఎంతో కష్టపడుతున్నారు. ప్రతి విద్యార్థిపై ప్రభుత్వం లక్షరూపాయలు ఖర్చుపెడుతోంది. ప్రభుత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మీపై ఉంది. మీ స్కూలును మర్చిపోవద్దు. మీకు చాన్స్ దొరికినపుడు మీ వంతు సహాయం ఆ పాఠశాలకు అందజేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ డైరక్టర్ తమీమ్ అన్సారీయా, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## సింగపూర్ కాన్సులేట్ జనరల్ ఎడ్గర్ పాంగ్ తే చియాంగ్‌తో మంత్రి లోకేష్ భేటీ

- సింగపూర్ తో ఏపీ భాగస్వామ్యం బలోపేతంపై చర్చ



**ఉండవల్లి (జర్నలిస్ట్ ఫైల్) :** చెన్నైలోని సింగపూర్ కాన్సులేట్ జనరల్ ఎడ్గర్ పాంగ్ తే చియాంగ్ తో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఉండవల్లి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో సింగపూర్ తో ఏపీ భాగస్వామ్యం మరింత బలోపేతంపై ఇరువురు చర్చించారు. భారత్-సింగపూర్ మధ్య సాంకేతికత, వాణిజ్యం, పెట్టుబడులు, సముద్ర సంబంధిత రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని ప్రోత్సహించడంలో ఎడ్గర్ పాంగ్ తే చియాంగ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలను మంత్రి లోకేష్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజాప్రభుత్వంలో పెట్టుబడుల గ్రౌండింగ్ పై దృష్టి సారించాం. రాష్ట్రంలో 750 పరిశ్రమలు వివిధ దశల్లో ఉన్నాయి. ప్రతి 15 రోజులకోసారి ఆయా ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షిస్తున్నాం. రాష్ట్రంలో 22 క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నాం. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి కంపెనీలు ఏపీకి వచ్చాయి. రాష్ట్రంలో గతేడాది కంటే జీఎస్టీ వసూళ్లలో వృద్ధి నమోదైంది. గతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి పారదర్శక విధానంలో ముందుకు వెళ్తున్నాం. సింగపూర్ తో బలమైన భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నామని చెప్పారు. ఇటీవల సింగపూర్ అధ్యయన యాత్రకు ఏపీ ఉపాధ్యాయుల బృందం వెళ్లిన విషయాన్ని లోకేష్ గుర్తుచేశారు. విద్యారంగంలోనూ అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చినట్లు వివరించారు. రష్యా పర్యటన విశేషాలను పంచుకున్నారు. ఎడ్గర్ పాంగ్ తే చియాంగ్ మాట్లాడుతూ.. పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ ముందంజలో ఉందని.. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ఈ సందర్భంగా ప్రశంసించారు. ఏపీ మంత్రుల బృందం, ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పర్యటనను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఏపీతో భాగస్వామ్యం బలోపేతానికి కృషిచేస్తానని చెప్పారు.

## తాత్కాలిక ప్రాతిపదికన డ్రైవర్ల నియామకం



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్ ) :** తెనాలి ఆర్టీసీ డిపోలో తాత్కాలిక ప్రాతిపదికన డ్రైవర్ నియమాకం చేపట్టినట్లు డిపో మేనేజర్ రాజశేఖర్ పేర్కొన్నారు. అర్హత కలిగి హెవీ లైసెన్స్ కలిగిన అనుభవం ఉన్న డ్రైవర్లను డ్రైవర్లగా ఎంపిక చేసుకోవడం జరుగుతుందని తెనాలి ఆర్టీసీ డిపో మేనేజర్ తెలియజేశారు. ఎనిమిది గంటలు పని చేస్తే 800,16 గంటల పని చేస్తే 1600 రూపాయలు జీతం ఇవ్వటం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఎంపికైన డ్రైవర్ కు ఫిట్నెస్ మరియు మెడికల్ టెస్ట్ నిర్వహించి విధుల్లోకి తీసుకోవటం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన డ్రైవర్లు వినియోగించుకోవాలని డిఎం రాజశేఖర్ కోరారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు ప్రజలు సహకరించాలి



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్ ) :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియకు జూలై 14 వరకు మాత్రమే గడువు ఉన్నందున నగర ప్రజలు అవసరమైన సమాచారాన్ని అందించి సహకరించాలని నగర కమిషనర్, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ) కె. మయూర్ అశోక్ కోరారు.

సోమవారం విడుదల చేసిన ప్రకటనలో కమిషనర్ మాట్లాడుతూ, ప్రత్యేక సవరణ కార్యక్రమం వేగంగా కొనసాగుతోందన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో మొత్తం 2,52,062 మంది ఓటర్లకు గాను 2,41,447 ఫారాలను పంపిణీ చేయగా, ఇది 95.79 శాతానికి చేరిందని తెలిపారు. ఇప్పటివరకు 38,393 ఫారాల డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు వెల్లడించారు. అలాగే గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 2,78,555 మంది ఓటర్లకు గాను 2,72,397 ఫారాలను పంపిణీ చేయడం ద్వారా 97.79 శాతం లక్ష్యాన్ని చేరుకున్నామని పేర్కొన్నారు. ఈ నియోజకవర్గంలో ఇప్పటివరకు 36,602 ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందన్నారు.

ప్రత్యేక సవరణ ప్రక్రియ విజయవంతం కావడానికి ప్రతి ఓటరు సహకరించాలని, మిగిలిన వారు జూలై 14లోపు అవసరమైన వివరాలను అందించి ప్రక్రియను పూర్తి చేయాలని కమిషనర్ మయూర్ అశోక్ విజ్ఞప్తి చేశారు.

# రైతుకు భరోసా... వ్యవసాయానికి పునర్వైభవం

(మొదటి పేజీ తరువాయి)

రాయితీపై రైతులకు నాణ్యమైన విత్తనాలను సబ్సీడీపై అందిస్తున్నామని చెప్పారు. రైతులు సంప్రదాయ సాగు విధానాలతో పాటు మార్కెట్ అవసరాలు, శాస్త్రవేత్తల సూచనలకు అనుగుణంగా పంటల సాగు చేయాలని మంత్రి సూచించారు. ఒక సంవత్సరం ధరలు బాగున్నాయని ఒకే పంటను అధికంగా సాగు చేస్తే మరుసటి ఏడాది ధరలు పడిపోయి రైతులు నష్టపోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. మిర్చి, పొగాకు వంటి పంటల విషయంలో గత అనుభవాలు దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. అధిక కెమికల్స్ ఉపయోగించడం వలన ఇటీవల చైనాకు వెళ్లిన గుంటూరు మిర్చి కంటైనర్స్ తిరిగి వెనక్కి వచ్చిన సందర్భాలు గుర్తుచేసుకోవాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ శాఖ కూడా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రైతులకు మార్గనిర్దేశం చేస్తోందన్నారు. ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య, పట్టు పరిశ్రమ, సహకార శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించే చర్యలను అమలు చేస్తున్నాయని మంత్రి వెల్లడించారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, వాతావరణ హెచ్చరికలు, పంటల నిర్వహణ సూచనలు గ్రామ స్థాయి వరకు చేరేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ఎలాంటి వాతావరణ సవాళ్లు ఎదురైనా రైతులను ఆదుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు సిద్ధంగా ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు.

రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత లేదని స్పష్టం చేసిన మంత్రి, శాస్త్రవేత్తల సిఫార్సుల మేరకే ప్రాంతాల వారీగా ఎరువుల సరఫరా చేస్తున్నామని చెప్పారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత కోసం ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను ప్రవేశపెట్టిందని, కేవలం 20 రోజుల్లోనే ఈ యాప్ ద్వారా




15 లక్షలకు పైగా ఎరువుల బస్తాలు రైతులకు పంపిణీ చేశామని తెలిపారు. ఈ సేవలను మూడు లక్షలకుపైగా కౌలు రైతులు వినియోగించుకోవడం ఆనందదాయకమన్నారు. భూమి ఆరోగ్యం కాపాడాలంటే సమతుల్య ఎరువుల వినియోగం తప్పనిసరని, మట్టి పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించడం ద్వారా దిగుబడులు, నాణ్యత రెండూ మెరుగుపడతాయని మంత్రి సూచించారు. ఆధునిక సాంకేతికతను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పాడిపరిశ్రమను కూడా రైతులు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. వర్జీనియా పొగాకు ధరల అంశంపై టొబాకో బోర్డు, వ్యాపారులతో చర్చించామని, రైతులకు నష్టం కలగకుండా కిలోకు రూ.200 కంటే తక్కువ ధరకు కొనుగోలు చేయొద్దని స్పష్టం చేసినట్లు తెలిపారు. 2026--27 పంట సంవత్సరానికి మార్కెట్ పరిస్థితులు, దేశీయ, అంతర్జాతీయ డిమాండ్, రైతుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని ఆంధ్రప్రదేశ్‌లో (ఖీజఎ - ఖీశ్రీబవ జబతీవస ఎఱతీశ్రఱఅఱఖు) వర్జీనియా పొగాకు ఉత్పత్తి పరిమాణాన్ని సుమారు 81 మిలియన్ కిలోలకు నిర్ణయించినట్లు తెలిపారు. ఉద్యానవన పంటలకు దేశ, విదేశీ మార్కెట్లలో మంచి డిమాండ్ ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. గత ఏడాడి హెచ్‌డీ బర్లీ పొగాకు రైతులకు అండగా ఉంటూ ప్రభుత్వం ముందుకు వచ్చి ?273 కోట్ల సాయాన్ని రైతులకు అందించిందని గుర్తుచేశారు.

గత ఏడాది లానే తోతాపూరు మామిడి రైతులకు కేజీకి 4 రూ ప్రభుత్వం అందచేస్తుందని తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఏడాదికి మూడు విడతల్లో అన్నదాత సుఖీభవ నిధులను ఇచ్చామని, ఈ ఏడాది కూడా తొలి విడతగా నగదును రైతుల ఖాతాల్లో వేసామని గుర్తుచేశారు. 2025--26 సంవత్సరానికి ప్రభుత్వం రూ.300 కోట్లు బడ్జెట్‌లో కేటాయించినప్పటికీ రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సుమారు రూ.588 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు మంత్రి వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల రూ.2,140 కోట్ల బడ్జెట్ కేటాయించి కేవలం రూ.1,475 కోట్లు మాత్రమే ఖర్చు చేసి రూ.7,700 కోట్లు ఖర్చు చేసినట్లు తప్పుడు ప్రచారం చేశారని మంత్రి విమర్శించారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేసి, ప్రజలను అప్పుల భారంలో ముంచిన జగన్‌కు రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని మంత్రి మండిపడ్డారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు విలువ ఆధారిత పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపైనా ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. రైతులు, శాస్త్రవేత్తలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే రాష్ట్ర వ్యవసాయం మరింత బలోపేతం అవుతుందని మంత్రి అచ్చెన్నాయుడు విశ్వాసం వ్యక్తం చేశారు.

రైతులకు చేస్తున్న సంక్షేమాలను చూసి గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్ కు మైండ్ పనిచేయడం లేదని, ఎలాగైనా కూటమి ప్రభుత్వంపై బురద చల్లాలని ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. అమరావతిలో తిరిగే నైతిక అర్హత వైసీపీ నాయకులకు ఎక్కడుంది? ఐదేళ్లు రాజధానిని నిర్వీర్యం చేసి, రైతుల త్యాగాలను అవమానపరిచిన వారే ఇప్పుడు అమరావతిలో పర్యటిస్తామని చెప్పడం విడ్డూరం. ఇంటికి రావొద్దని ఎవరైనా స్పష్టంగా చెబితే, సిగ్గు ఉన్నవాళ్లు మళ్లీ ఆ ఇంటి గడప తొక్కరు. కానీ వైసీపీ నేతలు మాత్రం సిగ్గు, శరం లేకుండా మళ్లీ అమరావతికి వస్తామని చెప్పడం ప్రజలను అవమానపరచడమే. అమరావతి పాకిస్థాన్‌లో ఉందా? ఆంధ్రప్రదేశ్‌లోనే ఉందని వైసీపీ ప్రభుత్వానికి ఐదేళ్లపాటు తెలియలేదా? రాజధానిని ధ్వంసం చేయడమే పనిగా పెట్టుకుని, ఇప్పుడు అమరావతి గురించి మాట్లాడటం ప్రజలను మోసం చేయడమే. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులను ఒక్కరోజైనా మనుషుల్లా గౌరవించారా? వారి కన్నీళ్లు, ఆవేదన, త్యాగాలను పట్టించుకున్నారా? పార్లమెంట్‌లో సైతం అమరావతికి మద్దతుగా ఒక్క మాట మాట్లాడని వారు ఇప్పుడు రైతుల ప్రేమ కోసం వస్తున్నట్లు నటించడం హాస్యాస్పదం. అమరావతి రైతుల ఓపికకు, సహనానికి కూడా ఒక హద్దు ఉంటుంది. ఆ హద్దు దాటితే ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన తప్పదు. ప్రజల ఆగ్రహానికి వైసీపీనే బాధ్యత వహించాల్సి ఉంటుంది అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ, ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర, బూర్ల రామాంజనేయులు, వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, యూనివర్సిటీ వీసీ సత్యన్నారయణ, వ్యవసాయ, అనుబంధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవలు మరింత సులభతరం



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభంగా అందించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్షించారు. ఈ మేరకు ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించే అంశంపై అధికారులకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. ప్రజలతో నిత్యం సంబంధాలున్న శాఖలు, విభాగాల్లో ప్రభుత్వ సేవలు పొందడం సులభతరం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ మేరకు సేవల్ని సులభతర ప్రక్రియను మొదలు పెట్టామని.. ముందుగా 11 రకాల సేవల్లో ప్రక్రియలను కుదిస్తున్నామని అధికారులు తెలిపారు. అలాగే ప్రజా ఫిర్యాదుల వ్యవస్థను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ఆన్‌లైన్లో ఫిర్యాదులు చేసే అవకాశాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతోపాటు... మనమిత్ర వాట్సాప్‌లో కూడా ఫిర్యాదులు చేసే అవకాశం కల్పించాలన్నారు. వాయిస్ మెసేజెస్ పెట్టినా వాటిని కూడా ఫిర్యాదులుగా స్వీకరించేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. రాష్ట్రంలో సుమారు 3 వేల ప్రాంతాల్లో కనెక్టివిటీ సమస్య ఉందని.. మూడు నెలల్లో సమస్య పరిష్కరించాలన్నారు. ఈ మేరకు నెట్‌వర్క్ సంస్థలతో మాట్లాడాలని సూచించారు. నవచేతన పేరుతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ చేపట్టిన ఎర్లీ చైల్డ్ హుడ్ డెవలప్మెంట్ స్క్రీనింగ్ విధానంపై సమావేశంలో అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. పిల్లల ఎదుగుదల, వారి మానసిక, శారీరక పరిస్థితులను అధ్యయనం చేస్తున్నట్టు అధికారులు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 33,949 మంది పిల్లలను స్క్రీన్ చేసినట్టు చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చేవారితో పాటు ఇళ్లకు కూడా వెళ్లి స్క్రీనింగ్ చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు చెప్పారు. స్క్రీనింగ్‌తో పాటు... ఆ తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై పైలెట్ ప్రాజెక్ట్ అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

**తక్షణ పరిష్కారాలు చూపండి :** సీఎం సూచనల మేరకు క్షేత్రస్థాయి పర్యటనల విషయంలో సర్క్యులర్ జారీ చేశామని అధికారులు తెలిపారు. ఈ మేరకు నెలలో సెక్రటరీలు 3 రోజులు, హెచ్ఓడీలు 6 రోజులు, జిల్లా కలెక్టర్లు 8 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సర్క్యులర్ జారీ చేసినట్టు అధికారులు వివరించారు. సమస్యలు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణ పరిష్కారాలు చూపాలని సీఎం ఆదేశించారు. పీజీఆర్ఎస్ విధానం మరింత మెరుగ్గా పనిచేసేలా స్టాండర్డ్ ఆపరేటివ్ ప్రొసీజర్స్ జారీ చేసినట్టు అధికారులు వెల్లడించారు. సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజీత్ బెనర్జీ, సీఐఐ ప్రతినిధులను వెంటపెట్టుకుని సీఎం చంద్రబాబు ఆర్టీజీఎస్ కేంద్రానికి వచ్చారు. ఆర్టీజీఎస్ పనితీరును ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ సీఐఐ ప్రతినిధులకు వివరించారు. ఏఐ సహా వివిధ టెక్నాలజీలను పరిపాలనలో ఏ విధంగా వినియోగిస్తున్నామనే అంశాన్ని భాస్కర్ వెల్లడించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఆర్టీజీఎస్ పనివిధానానికి సంబంధించిన కేస్‌స్టడీస్‌ను సీఐఐ ప్రతినిధులకు వివరించారు. సీఐఐ గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్‌ను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఐఐ ప్రతినిధులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఈ సమావేశానికి సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## పవన్ కళ్యాణ్‌ను కులానికి పరిమితం చేయొద్దు




- మంత్రి కందుల దుర్గేష్

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై కుల ముద్ర వేయడం తగదని, ఆయన అన్ని వర్గాల ప్రజల ఆదరణ పొందిన నాయకుడని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాజకీయ విశ్లేషకుడు తెలకపల్లి రవి చేసిన వ్యాఖ్యలపై సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కుల నిర్మూలన, సామాజిక సమానత్వం కోసం కృషి చేస్తున్న నాయకుడిని ఒకే కులానికి పరిమితం చేసే ప్రయత్నాలు సరికావని పేర్కొన్నారు.

మేధావులు నిష్పక్షపాతంగా వ్యవహరించి అన్ని కోణాలను పరిశీలించి విశ్లేషణలు చేయాలని, ఏకపక్ష వ్యాఖ్యలు చేయడం తగదని మంత్రి సూచించారు. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలను అర్థం చేసుకోకుండా విమర్శించడం సమంజసం కాదన్నారు. కుల రాజకీయాలకు కూటమి ప్రభుత్వం దూరంగా ఉంటుందని, నేరస్థులను కులం లేదా మతంతో కాకుండా చట్టపరంగానే చూడాలన్నదే ప్రభుత్వ వైఖరని స్పష్టం చేశారు.

గాదె సాయికృష్ణ కేసులో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని, ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వం ఎక్కడా కుల ప్రస్తావన తీసుకురాలేదని, చట్టం తన పని తాను చేసుకుంటోందని పేర్కొన్నారు. దేశం, రాష్ట్ర భవిష్యత్తుపై పవన్ కళ్యాణ్ దృష్టి సారిస్తుంటే, కొందరు ఇంకా కుల రాజకీయాల కోణంలోనే చూస్తుండటం విచారకరమని వ్యాఖ్యానించారు.

గత ప్రభుత్వ పాలనలో జరిగిన అంశాలపై ప్రశ్నించని వారు ఇప్పుడు ప్రభుత్వంపై విమర్శలు చేయడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మంత్రి విమర్శించారు. సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు సాగే నాయకుడు పవన్ కళ్యాణ్ అని, ఆయనకు సోషల్ ఇంజనీరింగ్ అవసరం లేదన్నారు. పదవుల కోసం సిద్ధాంతాలు మార్చుకునే రాజకీయాలు జనసేన చేయదని, పవన్ కళ్యాణ్ వల్లే పదవులకు గౌరవం పెరుగుతుందని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

## పి జి ఆర్ ఎస్ అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్ ) :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీదారుల సమస్యలను సావధానంగా అర్థం చేసుకుంటేనే నాణ్యమైన పరిష్కారం అందించేందుకు సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, డిఆర్ఓ ఖాజావలి , డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ కుమారి, గంగరాజు, దేవిడ్ అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా అర్జీల పరిష్కారంలో ప్రజల సంతృప్తి అంతిమ లక్ష్యంగా దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. ఎక్కువ రోజులు పెండింగ్ లో ఉంచకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అర్జీదారుల సమస్యలను సావధానంగా అర్థం చేసుకుంటేనే నాణ్యమైన పరిష్కారం అందించేందుకు సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విశాఖ భాగస్వామ్య సదస్సు వినూత్నంగా..!

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** విశాఖ భాగస్వామ్య సదస్సు గతానికి భిన్నంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈసారి ప్రాంతీయ స్థాయిలో కూడా సదస్సులు నిర్వహించాలని సూచించారు. నవంబర్ నెలలో నిర్వహించే 31వ సీఐఐ సదస్సుపై సోమవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. నవంబర్ 12, 13వ తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే ప్రాంతీయ స్థాయిలో భాగస్వామ్య సదస్సులు నిర్వహించే అంశంపై చర్చించారు. Navigating Change: Leadership, Technology, Trust and Trade in a Transforming World థీమ్‌తో 31వ పార్టనర్షిప్ సమ్మిట్ నిర్వహించనున్నారు. ఈ సదస్సులో భాగంగా ఎంఓయూలు కుదుర్చుకోవడం, మినిస్టీరియల్ సెషన్స్, ప్లీనరీ, కంట్రీ సెషన్స్, బీ2బీ, బీ2జీ సమావేశాలతో రెండు రోజుల భాగస్వామ్య సదస్సు నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. విశాఖ భాగస్వామ్య సదస్సుకు జాతీయ, అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులు, కేంద్ర మంత్రులు, వివిధ దేశాలకు చెందిన డెలిగేట్స్‌ను ఆహ్వానించాలని సీఎం సూచించారు. భాగస్వామ్య సదస్సు నిర్వహణకు సంబంధించి వివిధ రాష్ట్రాలకు చెందిన సీఎంలకు లేఖలు రాయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. విశాఖ భాగస్వామ్య సదస్సుకు సంబంధించి దేశ విదేశాల్లో పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని సీఎం చెప్పారు. ఈ మేరకు జూలై నుంచి సెప్టెంబర్ వరకు దేశవిదేశాల్లో రోడ్ షోలు చేపట్టాలని ఆదేశించారు. దీంట్లో భాగంగా ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, ముంబై, కోయంబత్తూర్,



అహ్మదాబాద్, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో సీఐఐ పార్టనర్ షిప్ సదస్సులకు సంబంధించి రోడ్ షోలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. అలాగే ప్రధాన భాగస్వామ్య సదస్సుకంటే ముందుగానే విశాఖ, రాజమండ్రి లేదా కాకినాడ, అమరావతి, అనంతపురం, తిరుపతి నగరాల్లో ప్రాంతీయ భాగస్వామ్య సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అంతే కాకుండా.. ఈ సదస్సుల్లో ఎంఓయూలు కుదర్చుకునే అంశంపై అధికారులు ఎలాంటి ప్రణాళికలు చేపట్టారని ముఖ్యమంత్రి అడిగారు. ఏయే ప్రాంతాల్లో ఏయే రంగాలకు చెందిన పరిశ్రమలు స్థాపించేందుకు అవకాశం ఉంటుందో బేరీజు వేసుకుని.. ఆ మేరకు ఆయా ప్రాంతీయ సదస్సుల్లో ఎంఓయూలు కుదుర్చుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు.

**లీడర్లదే భవిష్యత్... :** ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."భాగస్వామ్య సదస్సులు అంటే కేవలం పెట్టుబడులు రాబట్టడం, ఎంఓయూలు కుదుర్చుకోవడం అనే భావన పోవాలి. భాగస్వామ్య సదస్సుల్లో వివిధ కీలక అంశాల మీద చర్చ జరగాలి. ఎన్ని పెట్టుబడులు వస్తున్నాయి... ఎన్ని ఎంఓయూలు కుదుర్చుకున్నామనే దానికంటే నాలెడ్జ్ షేరింగ్ ఎంత వం-కు చేసుకోగలుగుతున్నామనేది ముఖ్యం. అందుకే విశాఖలో జరగబోయే 31వ భాగస్వామ్య సదస్సులో జరిగే కార్యక్రమాలపై ప్రజలు చర్చించుకోవాలి. వినూత్నంగా ఆయా రంగాలను ఏ విధంగా అభివృద్ధి సాధించాలనే ఆలోచనలు రేకెత్తించాలి. టెక్నాలజీ సహా వివిధ అంశాల గురించి అందరూ మాట్లాడుతున్నారు. కానీ ఆయా రంగాల్లో ఛాంపియన్ గా నిలిచిన వాళ్లే గ్లోబల్ లీడర్లుగా ఎదుగుతున్నారు. ఫ్యూచరిస్టిక్ రంగాలపై ఎక్కువ దృష్టి సారించాలి. ప్రముఖ యూనివర్శిటీలకు చెందిన నిపుణులు భాగస్వామ్య సదస్సుకు వచ్చేలా చూడాలి. సీఐఐ గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్‌ను అమరావతిలో ఏర్పాటు చేసుకోబోతున్నాం. విశాఖలో జరగబోయే పార్టనర్ షిప్ సమ్మిట్లో పబ్లిక్ పాలసీలపై కీలక చర్చలు జరగాలి. వ్యాపారాలు, పెట్టుబడులు వంటి అంశాలతో పాటు ఆయా రంగాల్లో సవాళ్లు ఎదురైతే వాటిని ఎలా అధిగమించాలనే అంశంపై రకరకాల చర్చలు జరగాలి. వ్యవసాయం, ఉద్యానరంగం, ప్రకృతి వ్యవసాయం, సర్క్యులర్ ఎకానమీ, ఆధ్యాత్మికత, స్ట్రెస్ ఫ్రీ వర్క్ వంటి అంశాలపై చర్చించాలి."అని ముఖ్యమంత్రి సూచించారు.

**కీలకంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ :** "భాగస్వామ్య సదస్సును వినూత్నంగా నిర్వహించాలి. విశాఖలో ప్రధాన కార్యక్రమం చేపట్టడంతో పాటు.. ప్రాంతాల వారీగా భాగస్వామ్య సదస్సులు చేపట్టాలి. ప్రాంతీయ స్థాయిలో భాగస్వామ్య సదస్సులు నిర్వహిస్తే.. ప్రజలు, యువత, విద్యార్థుల భాగస్వామ్యం మరింతగా పెరుగుతుంది. కొత్త ఆలోచనలను ప్రజలకు చేరవేయడం... అలాగే యువతలోని ఇన్నోవేషన్లను ఆయా రంగాల పారిశ్రామిక పెద్దల దృష్టికి వెళ్లడం అనేది సాధ్యమవుతుంది. ప్రాంతాల వారీగా నిర్వహించే సదస్సుల్లో స్టార్టప్ కంపెనీలకు.. ఇన్నోవేషన్లకు అగ్రభాగం ఉండాలి. అలాగే ప్రాంతీయ సదస్సుల్లోనూ ఎంఓయూలు కుదుర్చుకునే అంశానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఇలాంటి కార్యక్రమాలు ఏదో ఒక్క చోట కాకుండా వివిధ ప్రాంతాల్లో జరిగితే... ప్రభుత్వం చేస్తున్న కృషి.. పడుతున్న కష్టం ప్రజలకు అర్థమవుతుంది. ఈ సదస్సుల్లో జెన్ జీ భాగస్వామ్యం ఉండేలా చూడాలి."అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ సన్నాహక సమీక్ష సమావేశానికి మంత్రులు టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, పొంగూరు నారాయణ, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజీత్ బెనర్జీ, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రుణాల పంపిణీతోనే సరిపోదు.. మహిళలకు స్థిరమైన ఆదాయం కల్పించాలి

- మహిళల ఆర్థిక స్వావలంబనకు డ్వాక్రా వ్యవస్థను బలోపేతం చేయాలి
- మహిళా సంఘాలకు మార్కెట్, బ్రాండింగ్, ఈ-కామర్స్ మద్దతు అవసరం
- డ్వాక్రా సంఘాల అసలు లక్ష్యం నెరవేరేలా సంస్కరణలు చేపట్టాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలోని డ్వాక్రా (స్వయం సహాయక) సంఘాల పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించి, మహిళా సాధికారతకు దోహదపడేలా పారదర్శక సంస్కరణలు చేపట్టాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఎస్ఈఆర్పీ, పట్టణ ప్రాంతాల్లో మెప్మా ఆధ్వర్యంలో లక్షలాది మంది మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ముందుకు సాగుతున్నప్పటికీ, ప్రస్తుతం ఈ వ్యవస్థ అసలు లక్ష్యానికి భిన్నంగా కేవలం రుణాల పంపిణీ కేంద్రాలుగా మారుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

బీజేపీ నిర్వహిస్తున్న 'జనతా వారధి' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా డ్వాక్రా సంఘాల మహిళలను కలిసిన సందర్భంగా పలు సమస్యలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. సంఘాల్లో పొదుపు సంస్కృతి క్రమంగా బలహీనపడుతోందని, స్వయం ఉపాధి కోసం తీసుకునే రుణాలు వైద్య ఖర్చులు, విద్య, వివాహాలు, పాత అప్పుల చెల్లింపుల వంటి వ్యక్తిగత అవసరాలకు వినియోగించబడుతున్నాయని పేర్కొన్నారు. దీంతో



మహిళలు బ్యాంకులు, మైక్రోఫైనాన్స్ సంస్థలు, ప్రైవేట్ అప్పుల భారం మధ్య అప్పుల ఊబిలో చిక్కుకుంటున్నారని అన్నారు.

కొన్ని ప్రాంతాల్లో రుణాల మంజూరులో ఆలస్యం, అనవసర పత్రాల సేకరణ, బలవంతపు బీమాలు, అదనపు డిపాజిట్లు, ఆర్పీల ద్వారా శాతం వసూళ్లు జరుగుతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. పొదుపులు, వడ్డీలు, అంతర్గత రుణాల లెక్కలపై సభ్యులకు సరైన అవగాహన లేకపోవడం వల్ల అవకతవకలకు అవకాశం ఏర్పడుతోందని పేర్కొన్నారు.

మహిళా సంఘాలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు మార్కెట్, బ్రాండింగ్, మార్కెటింగ్, ఈ-కామర్స్ అవకాశాలు లేకపోవడంతో ఆశించిన స్థాయిలో ఆదాయం రావడం లేదన్నారు. మహిళలకు బ్యాంకింగ్ సేవలు చేరువైనప్పటికీ, స్వతంత్ర ఆర్థిక నిర్ణయాధికారం, స్థిరమైన ఆదాయం పెరిగేలా మరిన్ని చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు.

ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా డ్వాక్రా సంఘాలపై స్వతంత్ర సామాజిక ఆడిట్ నిర్వహించాలని, ప్రతి సంఘానికి డిజిటల్ అకౌంటింగ్ విధానం, పారదర్శక డాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని సూచించారు. రుణాల మంజూరు సమయంలో అన్ని డిడక్షన్లు, బీమాలు, ఇతర చార్జీల వివరాలను లిఖితపూర్వకంగా అందించడం తప్పనిసరి చేయాలని కోరారు. బలవంతపు బీమాలు, అనధికార కమిషన్లు, శాతం వసూళ్లపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డ్వాక్రా వ్యవస్థను సంక్షేమ పథకాలపై ఆధారపడే విధానం నుంచి స్వయం ఉపాధి, సూక్ష్మ వ్యాపారాలు, మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధి దిశగా మలచాలని సూచించారు. మహిళల ఉత్పత్తులకు మార్కెట్ లింకేజీ, బ్రాండింగ్, ఈ-కామర్స్ మద్దతు కల్పించడంతో పాటు డిజిటల్ లిటరసీ, ఫైనాన్షియల్ లిటరసీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై ప్రత్యేక శిక్షణలు నిర్వహించాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వం తక్కువ వడ్డీ రుణాలను అందిస్తున్నప్పటికీ, వాటి అసలు ప్రయోజనం మహిళల స్వయం సమృద్ధికి దోహదపడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పీవీఎన్ మాధవ్ అన్నారు. ఎస్ఈఆర్పీ, మెప్మా సంస్థలు పారదర్శక ఆడిట్లు, సమర్థవంతమైన పర్యవేక్షణ ద్వారా నిజమైన మహిళా సాధికారత సాధించేలా పనిచేయాలని కోరారు. అలాగే బీజేపీ చేపట్టిన 'జనతా వారధి' కార్యక్రమం ద్వారా మహిళలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ, వారి ఆర్థిక స్వావలంబన కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

## పౌర్ణమి పర్వ దినాన్ని పురస్కరించుకొని స్వామివారికి విశేష పూజలు

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్ ) :** పట్టణంలోని స్థానిక రామలింగేశ్వరపేటలోని శ్రీ దుర్గా పార్వతీ సమేతరామలింగేశ్వర స్వామి దేవస్థానంలో పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని విశేష పూజలు నిర్వహించి పౌర్ణమి మూలా నక్షత్రం సందర్భంగా విద్యార్థులకు పుస్తకము, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి హరి ప్రసాద్ మాట్లాడుతూ పౌర్ణమి మూలా నక్షత్రం సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కొండూరు శృంగేరి ,జ్యోతి దంపతుల సహకారంతో విద్యార్థులకు పుస్తకములను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది గౌరీ శంకర్, అర్చకులు వి రాఘవేంద్ర వరప్రసాద్ ,భక్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 1న నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో సీఎం చంద్రబాబు పర్యటన



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరో మోటార్స్ గ్లోబల్ పార్ట్స్ సెంటర్-జీపీసీకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జూలై 1 తేదీన శంకుస్థాపన చేయనున్నారు. తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలోని మదనపాలెంలో హీరో మోటార్ కార్ప్స్ నూతనంగా ఏర్పాటు చేయనున్న జీపీసీకు సీఎం భూమిపూజ చేయనున్నారు. హీరో మోటార్స్ కు చెందిన వివిధ తయారీ కేంద్రాలు, డీలర్లకు ద్విచక్ర వాహనాల విడి భాగాలను తయారు చేసి సరఫరా చేసేలా ఆ సంస్థ ఈ సెంటర్ ను ఏర్పాటు చేయనుంది. రూ.750 కోట్ల పెట్టుబడితో హీరో మోటార్ కార్పొరేషన్ ఈ జీపీసీ 2.0ను నిర్మించనుంది. దీని ద్వారా 4 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. ఇప్పటికే శ్రీసిటీ సమీపంలో హీరో మోటార్స్ సంస్థ ఏర్పాటు చేసిన అధునాతన ద్విచక్ర వాహనాల తయారీ ప్లాంట్ లో ఏడాదికి 1.5 మిలియన్ల వాహనాలను ఉత్పత్తి జరుగుతోంది. దేశ, విదేశాల్లో ఉన్న మోటార్ సైకిళ్లు, స్కూటెక్ లు, ఈవీలకు విడి భాగాలను తయారు చేసేందుకు గానూ ఈ జీపీసీను హీరో మోటార్స్ ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే పీ4 కార్యక్రమంలో మార్గదర్శిగా ఉన్న హీరో మోటార్స్ సంస్థ పలువురికి స్కాలర్ షిప్ లను ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు స్వర్ణాంధ్ర ఫౌండేషన్ ద్వారా హీరో మోటార్స్ అందించనున్న బ్రిజ్ మోహన్ లాల్ ముంజల్ పేరుతో హీరోస్ ఆఫ్ టుమారో పేరిట స్కాలర్‌షిప్ లను సీఎం ఆవిష్కరించనున్నారు. ఏపీ పోలీసులు వినియోగించుకునేలా హీరో మోటార్స్ సంస్థ ప్రత్యేకంగా తయారు చేసిన ఎలక్ట్రిక్ మొబిలిటీ వాహనాలను కూడా ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందించనున్నారు.

**పేదల సేవలో సీఎం :** నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం, పున్నపువారిపాలెంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొననున్నారు. దీంట్లో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేయనున్నారు. వృద్ధాప్య, వితంతు సహా వేర్వేరు కేటగిరీలకు చెందిన 62 లక్షల మంది లబ్దిదారులకు రూ.2750 కోట్ల మేర పెన్షన్ ను అందించనున్నారు. పున్నపువారిపాలెం గ్రామంలో ఓ లబ్దిదారు ఇంటికి వెళ్లనున్న ముఖ్యమంత్రి స్వయంగా పెన్షన్ ను పంపిణీ చేయనున్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో సీఎం పాల్గొననున్నారు. రాత్రికి శ్రీసిటీలో ఉన్న అతిథి గృహంలో ముఖ్యమంత్రి బస చేయనున్నారు.

# డిజిటల్ వైద్య సేవల్లో 'సంజీవని' గేమ్ ఛేంజర్

(మొదటి పేజీ తరువాయి)

పట్టణ ప్రాంతాల మధ్య నెలకొన్న అంతరాన్ని తొలగించడానికి 'సంజీవని' ఇతోధికంగా ఉపకరిస్తుందని మంత్రి తెలిపారు. దార్శనికుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు 'సంజీవని' పథకాన్ని రూపొందించినట్లు మంత్రి వెల్లడించారు.

ప్రజల ఆరోగ్య స్థితిని మదింపు చేయడానికి 'సిటిజన్ హెల్త్ స్క్రీనింగ్' పథకం కింద ప్రజల ఇళ్ల వద్దనే ఒక్కొక్కరిపై 41 రకాల వైద్య పరీక్షలు చేయడడం జరురగుతుందని, ఈ పరీక్షల ఫలితాల ఆధారంగా వ్యక్తి స్థాయిలోనూ, ఆయా ప్రాంతాలలో వ్యాధులు సోకే అవకాశాలను ముందుగానే పసిగట్టి తగు నివారణ చర్యల్ని చేపట్టేందుకు 'సంజీవని' దోహదం చేస్తుందని, దేశంలోనే మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ లో ఈ పథకాన్ని చేపట్టినట్లు మంత్రి అన్నారు. 904 మొబైల్ మెడికల్ యూనిట్ల (104 వాహనాలు) ద్వారా 'సిటిజన్ హెల్త్ స్క్రీనింగ్' ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో వాహనం ద్వారా రోజుకు 20 మందికి ఒక్కొక్కరికి 41 రకాల వైద్య పరీక్షలు జరుగుతాయని, ఇందుకు సాలీనా రూ.163 కోట్లు ఖర్చు చేయనున్నట్లు మంత్రి వివరించారు. ఈ పరీక్షల ఆధారంగా వ్యక్తుల డిజిటల్ హెల్త్ రికార్డులు తయారవుతాయని చెప్పారు. ఈ పరీక్షల ఆధారంగా 'డిజిటల్ నెర్వ్ సెంటర్ల' ద్వారా ఆయా వ్యక్తులకు తగు ఆరోగ్య హెచ్చరికలు జారీ చేయబడతాయని, టెలీమెడిసిన్ సేవలు కూడా లభిస్తాయని, వైద్యులతో అప్పాయింట్‌మెంట్లు కూడా జరుగుతాయని, వ్యాధిగ్రస్తులైన వారు ఆసుపత్రులకు వెళ్లే




అవసరాన్ని తగ్గించడం వీలవుతుందని, రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుంచి అయినా సంజీవని ద్వారా వైద్య సేవలను పొందవచ్చని మంత్రి వివరించారు.

గతేడాది జులై మాసంలో కుప్పం నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమై, ప్రస్తుతం చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అమలవుతున్న 'సంజీవని' పథకాన్ని ఆగష్టు మాసంలో రాష్ట్రమంతటా విస్తరిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

**ముందంజలో రాష్ట్రం... :** ప్రజలకు వైద్య సేవలను అందించే దిశగా పలు అంశాల్లో రాష్ట్రం ముందంజలో ఉందని రాష్ట్ర మంత్రుల సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. గత రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో ఈ దిశగా పలు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. డిజిటల్ వైద్య సేవలు, ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వినియోగంలో ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని మంత్రి అన్నారు. రాష్ట్రంలో దాదాపు 11 కోట్ల ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల్ని రూపొందించి రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని, వీటిలో 60 శాతం గత రెండేళ్లలోనే రూపొందించామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో 4.88 కోట్ల మందికి అభా అకౌంట్లు రూపొందించగా వీటిలో దాదాపు ఒక కోటి అకౌంట్లను గత రెండేళ్లలోనే ఏర్పాటు జరిగిందని మంత్రి తెలిపారు. వైద్య రంగంలో ఏఐ వినియోగానికి ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని ఇటీవలే కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని మంత్రి వెల్లడించారు.

టెలీ వైద్య సేవలు, ఎన్సీడీ స్క్రీనింగ్ , ఎయిడ్స్ నియంత్రణ, ఎనీమియా నివారణ, ఆసుపత్రుల్లో ప్రసవాలు, క్షయ వ్యాధి నోటిఫికేషన్, ప్రసవకాలంలో మాతృ మరణాల నివారణ వంటి పలు అంశాల్లో రాష్ట్రం ముందంజలో ఉన్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ సోదాహరణంగా వివరించారు.

అయితే...మధుమేహం, అధిక రక్తపోటు వంటి అసంక్రమిత వ్యాధి బాధితులు జాతీయ సగటు కంటే రాష్ట్రంలో ఎక్కువగానే ఉన్నారని, ఈ దిశగా కూటమి ప్రభుత్వం దృష్టి సారిస్తోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

**కల్తీ నివారణ దిశగా... :** రాష్ట్ర విభజనానంతరం, ఆహార పదార్థాలు, మందుల కల్తీ నివారణకు అవసరమైన యంత్రాంగంలో రాష్ట్రానికి భారీ లోటు సంక్రమించిందని, దీనిని పూరించడానికి గత రెండేళ్లలో పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేశామని మంత్రి తెలిపారు. అవసరాల మేరకు తనిఖీ అధికారులు సేకరించిన నమూనాల పరిశీలనకు ప్రయోగశాలలను ఏర్పాటు చేసినట్లు మంత్రి చెప్పారు.

మందుల నమూనా పరిశీలన సామర్థ్యాన్ని సాలీనా 4,000 ( 2023 లో) నుంచి 13,000 కి పెంచామని, ఆహార పదార్థాలు, తాగునీరు నమూనాల పరిశోధనా సామర్థ్యాన్ని 2023లో ఉన్నదానికంటే 48,000 పెంచామని మంత్రి వెల్లడించారు. డిజిటల్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ను మరింత పటిష్టం చేసేందుకు కేంద్ర మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా...ఆయుష్మాన్ యాప్, ఈ-సుశ్రుత్ క్లినిక్, ఆరోగ్య సేతు-2.0 ఎన్‌హెచ్‌సిఎక్స్ మరియు బీమా పథకాలను ఆవిష్కరించారు.

# నూతన విఓ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

- గ్రామీణ మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎమ్మెల్యే గడ్డం వినోద్



**మంచిర్యాల, జూన్ 29 (జర్నలిస్ట్ ఫైల్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామపంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పెర్కపల్లి గ్రామ సమైక్య సంఘం (VO) భవనం, అలాగే రూ.10 లక్షలతో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర గ్రామ సమైక్య సంఘం (విఓ) భవనాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రారంభించారు.

అనంతరం బటవాన్‌పల్లి గ్రామపంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ సమైక్య సంఘం (విఓ) భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ.. గ్రామీణ మహిళల అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణకు గ్రామ సమైక్య సంఘాలు ఎంతో కీలకమని అన్నారు. మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం తోడ్పాటునందిస్తోందని తెలిపారు.

ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి తెలియజేయవచ్చు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన సమస్యలను ఏ పార్టీకి చెందిన సర్పంచ్ అయినా, ప్రజాప్రతినిధి అయినా నా దృష్టికి తీసుకురావచ్చు. పార్టీలకు అతీతంగా ప్రజాసేవ చేయడమే నా లక్ష్యం. ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాను" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ సమైక్య సంఘాల సభ్యులు, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పర్చువల్‌గా బీజేపీ జిల్లా కార్యాలయం ప్రారంభం

- కార్యాలయాన్ని ప్రారంభించిన భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్



**కామారెడ్డి, జూన్ 29 (జర్నలిస్ట్ ఫైల్) :** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయాన్ని ఆదివారం పర్చువల్ పద్ధతిలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు ఆధ్వ ర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ సందే శాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్, బిజెపి రాష్ట్ర నాయకులు మురళీధర్ గౌడ్, ఎల్లారెడ్డి నియోజకవర్గ నాయకులు బాణాల లక్ష్మారెడ్డి, బాపురెడ్డి, విపుల్ జైన్, పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు చుక్క లేవు



**మణికొండ, జూన్ 29 (జర్నలిస్ట్ ఫైల్) :** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతుండగా నర్సింగ్ సర్కిల్ మణికొండ జడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో పోలియో చుక్కలు మధ్యాహ్నం వరకు అయిపోవడంతో నిరాశతో వెనుదిరిగారు చిన్నారుల తల్లిదండ్రులు. పోలియో చుక్కలు వేస్తారని ఉద్దేశంతో గంటల తరబడి లైన్ లో వేచి ఉండి తీరా చాల సమయం చిన్న పిల్లలతో లైన్ కట్టడంతో చివరికి మణికొండలో మాత్రం పోలియో చుక్కలు లేవంటూ అధికారులు తెలపటం విడ్డూరం అన్నారు. భారతదేశం 2014 నుంచి పోలియో రహిత దేశంగా గుర్తింపు పొందింది అయినప్పటికీ, పొరుగు దేశాల్లో ఇప్పటికీ వైరస్ ఉన్నందున ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం, డబ్ల్యూ హెచ్ ఓ, యూనిసెఫ్ లతో కలిసి నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమం దేశ వ్యాప్తంగా పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ జరుగుతుంది. 0–5 ఏళ్ల లోపు ఉన్న పిల్లలకు ఇదివరకు టీకాలు ఉన్నా లేకపోయినా రెండు చుక్కలు బై వాలెంట్ ఓరల్ పోలియో వ్యాక్సిన్ ఇస్తారు. ఇది



రొటీన్ ఇమ్యునైజేషన్‌కు అదనంగా గట్ ఇమ్యూనిటీ ఇచ్చి, కమ్యూనిటీని రక్షిస్తుంది. ఇలాంటి చుక్కలు లేవని తెలపడంతో ఆశ్చర్యమేస్తుంది అంటూ అసహనం వ్యక్తం చేశారు తల్లిదండ్రులు.

## కేటీఆర్ నిరాధార ఆరోపణలు చేస్తూ
# రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పిస్తున్నారు

- జిమ్మెర్ దేవరకద్ర శాసన సభ్యులు

**దేవరకద్ర జూన్ 29 (జర్నలిస్ట్ ఫైల్) :** పరిగి సభలో కేటీఆర్ అహంకారపూరితంగా, నిరాధార ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పిస్తున్నారు. మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చింది. మహిళల కోసం దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ అద్భుతమైన పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టింది. బీఆర్ఎస్ పాలనలో మహిళా సంఘాలకు ఇవ్వాల్సిన సుమారు రూ.4,500 కోట్ల వడ్డీ రాయితీని చెల్లించకుండా మోసం చేశారు. తొలి మంత్రి వర్గంలో మహిళలకు ప్రాతినిధ్యం ఇవ్వలేదు, సొంత కుటుంబ సభ్యురాలినే రాజకీయ ప్రయోజ నాల కోసం పార్టీ నుంచి సస్పెండ్ చేసిన బీఆర్ఎస్‌కు మహి ళల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.



# రామ మందిరం అవకతవకలపై సిబిఐ విచారణ చేయాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి బాల నరసింహ..



**వనపర్తి జూన్ 29 (జర్నలిస్ట్ ఫైల్) :** అయోధ్య రామ మందిరం నిర్మాణం విరాళాలలో జరిగిన అవకతవకలపై సిబిఐ విచారణ చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రామ మందిర నిర్మాణం కోసం ప్రపంచవ్యాప్తంగా విరాళంగా పంపిన సొమ్ము గోల్మాల్ జరిగిందని .. హుండీ సొమ్ము చోరీ జరిగిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ప్రధాని మోడీ మౌనం వీడాలని డిమాండ్ చేశారు. రాముని పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ నిధుల గోల్మాల్ పై సిబిఐ విచారణ చేపట్టకుండా చివరకు రాముడిని కూడా మోసం చేశారని ఎద్దేవా చేశారు. బిజెపి నేతల తెర వెనుక పాత్ర లేకుండా ఇవన్నీ జరగవనీ.. ఈ సంఘటనల్లో రామ మందిరం ప్రధాన పూజారి, ట్రస్ట్ చైర్మన్ వంటి ముఖ్యులను వదిలేసి సామాన్య ఉద్యోగులనే బాధ్యులను చేయటం దారుణం అని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్, రమేష్, మోష, నరసింహ శెట్టి, శ్రీహరి, గోపాలకృష్ణ, శేఖర్, శివకుమార్, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ, ఏపీ ఉద్యోగుల బదలాయింపు అంశంపై సీఎస్ రామకృష్ణారావుని కలిసిన హర్షవర్ధన్ రెడ్డి

**దేవరకద్ర జూన్ 29 (జర్నలిస్ట్ ఫైల్) :** అంతర్రాష్ట్ర ఉద్యోగ బదిలీల అంశంపై తెలంగాణ కాంగ్రెస్ స్పోక్స్ పర్సన్ గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి సీఎస్ రామకృష్ణారావుని ఆయన పేషీలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా సీఎస్‌తో హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. 'గతంలో మూడు దఫాలుగా ఆంధ్ర ప్రదేశ్‌లో పని చేస్తున్న సుమారు 2500 మంది ఉద్యోగులను మన రాష్ట్రం తీసుకున్నది. కానీ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తమ రాష్ట్రానికి చెందిన ఏ ఒక్క ఉద్యోగినీ తీసుకోలేదు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2021 సెప్టెంబర్ లో అప్పటి తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ స్థానికత కలిగి ఉండి, తెలంగాణలో పనిచేస్తున్న వారు ఎవరైనా తమ రాష్ట్రానికి వెళ్లదలచుకుంటే నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవచ్చని జీవో (Circular Memo No. 1896/SPF-2/2021, Dated : 09.09.2021) ఇవ్వగా 1369 మంది ఉద్యోగ ఉపాధ్యాయులు ఏపీకి వెళ్లేందుకు దరఖాస్తు చేసుకున్నారు. కానీ, ఇప్పటికీ అది అమలుకు నోచుకోలేదు.

ఇదిలా ఉండగా.. ఇటీవల 17 జూన్, 2026 రోజున ఏపీ ప్రభుత్వం మరల మన తెలంగాణ చీఫ్ సెక్రటరీకి ఆంధ్రప్రదేశ్‌లో పని చేస్తున్న 891 మంది ఉద్యోగులు (అందులో 370కి పైచిలుకు తెలంగాణ స్థానికత గలవారు) తెలంగాణకు రావాలని కోరుకుంటున్నారు, దీనిపై తమ అంగీకారం తెలుపమని లేఖ రాయడం జరిగింది.కావున.. ఏపీ స్థానికత ఉండి, తెలంగాణలో పనిచేస్తున్న 1369 మంది ఉద్యోగ ఉపాధ్యాయులను తమ సమ్మతి మేరకు వెంటనే ఆంధ్రప్రదేశ్ కు పంపడానికి అక్కడి సీఎస్ లేదా ముఖ్యమంత్రితో చర్చలు జరపాలనీ.. అదేవిధంగా తెలంగాణ స్థానికత కలిగి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు రావాలనుకున్న ఉద్యోగులను తీసుకురావాలనీ.. తద్వారా ఏపీకి వెళ్లబోయే ఉద్యోగ ఉపాధ్యాయుల వల్ల సుమారు 1000కి పైగా ఖాళీలు మనకు లభిస్తాయనీ.. వీటి వల్ల మన తెలంగాణ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చనీ' తెలిపారు.



దీనిపై సీఎస్ స్పందిస్తూ.. 'రేపు ముఖ్యమంత్రితో సమావేశం ఉంది. ఆ సమావేశంలో దీనిని ముఖ్యమైన అంశంగా సీఎంతో ప్రస్తావించి, ఈ వాస్తవ పరిస్థితులన్నింటినీ తెలియజేసి, వారి అనుమతి తీసుకోవడం ద్వారా ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ న్యాయం చేసే ప్రయత్నం చేస్తాన'ని హామీ ఇవ్వడం జరిగింది.

## పల్స్ పోలియో చుక్కలతో
# వికలాంగులుగా చేసే వైరస్ నుండి కాపాడుదాం

- పిలుపునిచ్చిన మండల తహసిల్దార్ టి వెంకటస్వామి
- పాల్గొన్న వైద్య సిబ్బంది



**పర్వతగిరి, జూన్ 29 (జర్నలిస్ట్ ఫైల్) :** పల్స్ పోలియో చుక్కలు వేయించి వికలాంగులుగా చేసే వైరస్ నుండి కాపాడి, పిల్లలకు బంగారు భవిష్యత్తును ఇద్దామని పర్వతగిరి మండల తహసిల్దార్ టి వెంకటస్వామి మండల ప్రజలకు పిలుపునిచ్చారు. జాతీయ పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా పర్వతగిరి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం ఉదయం చిన్నారులకు వైద్య సిబ్బందితో కలిసి పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ పిల్లలను వికలాంగులుగా చేసే వైరస్ నుండి కాపాడుకోవడానికి 0–5 సంవత్సరాల పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లలకు ఎక్కడ ఉన్నా కానీ, ఎలాంటి చికిత్స అందిస్తున్నా కానీ, ఎలాంటి మందులు వాడుతున్న కానీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. పోలియో నివారణ తల్లిదండ్రుల చేతిలో మాత్రమే ఉందని, పిల్లల భవిష్యత్తు కోసం తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, డిప్యూటీ తహసీల్దార్ హారతి, వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

- మూసీ ప్రాజెక్ట్ పునరుద్ధరణపై అనుమానాలు..
- ఎకో టౌన్ పేరుతో గ్రామాలను ఖాళీ చేయించే పరిస్థితి..
- ఆందోళన వ్యక్తం చేసిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి..

# ప్రజలు ఆందోళనలో ఉన్నారు..



**హైదరాబాద్, జూన్ 29 (జర్నలిస్ట్ ఫైల్) :** ఇప్పటికే మూసీ ప్రాజెక్ట్ పునరుద్ధరణ పేరుతో మద్రిపల్లి, కుత్బుల్లాపూర్, బాచారం వంటి గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఇప్పుడు ఏకో టౌన్ పేరుతో మరికొన్ని గ్రామాలను ఖాళీ చేయించే పరిస్థితి తీసుకురావడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు మంచిరెడ్డి కిషన్ రెడ్డి.. ప్రభుత్వం తక్షణమే ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని విరమించుకోవాలని, జనావాసాలకు దూరంగా ఉన్న అటవీ ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తుగ్లక్ చర్యలకు నిరసనగా సోమవారం ఉదయం బిఆర్ఎస్, బిఎస్పి మరియు ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. బండరావిరాల పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలు, యువకులు, మహిళలతో పాటు పొరుగున ఉన్న నల్గొండ జిల్లా సరిహద్దు గ్రామాల ప్రజలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంచిరెడ్డి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అబ్దుల్లాపూర్ మెట్ మండల అధ్యక్షులు కొత్త కిషన్ గౌడ్, సీనియర్ నాయకులు మొలుగు దానేశ్, కావడి దయాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ దూస శంకర్ ముది రాజ్, వార్డు సభ్యులు కందికంటి అనూష – ప్రవీణ్, కన్నె భరత్ యాదవ్, ఏమ్ముల శివ శంకర్, కొత్త శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

## అన్నం పెట్టే వాళ్లను వదులుకొని..
# దెబ్బ కొట్టే వాళ్లను తెచ్చుకున్నాం...

- కెసిఆర్‌ని పోగొట్టుకొని ఇప్పుడు గోస పడుతున్నాం..
- ఎన్నికల ముందు అనేక హామీలతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది..
- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డితో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని చెప్పుకున్న మహిళలు....



**దేవరకద్ర జూన్ 29 (జర్నలిస్ట్ ఫైల్) :** దేవరకద్ర ,భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని గోప్లాపూర్ గ్రామ మహిళలు హామీల పేరుతో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాల గురించి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చెప్పుకున్నారు.ఎన్నికల ముందు తులం బంగారం,నెలకు 2500,పెన్షన్ పెంపు వంటి పథకాలు ఇస్తామని చెప్పారని...ఇప్పుడు అవేవీ అమలు చేయట్లేదన్నారు. ఆశపడి ఓట్లేస్తే ఇప్పుడు గద్దెనెక్కి మమ్మల్ని పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నపుడు మంచినీళ్ల గోస తీర్చారని, అందరిని కంటికి రెప్పలా కాపాడుకున్నారని మహిళలు కొనియాడారు.ఎన్నికలు వచ్చినప్పుడు కాంగ్రెస్ నాయకులు వస్తే హామీలపై నిలదీయాలని మహిళలకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు. హామీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటుతోనే బుద్ధి చెప్పాలన్నారు. దొంగ హామీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# కేటీఆర్ తన భాషను మార్చుకోవాలి : గౌరీ సతీష్ స్వీట్ వార్నింగ్

- జంతువులతో పోల్చడం తగదు.. ప్రజాస్వామ్యంలో హుందాతనం అవసరం
- ప్రజా సమస్యలు లేవనెత్తని కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని విమర్శ

**రాజేంద్రనగర్ జూన్ 29 (జర్నలిస్ట్ ఫైల్) :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు రాజకీయ ప్రసంగాల్లో ఉపయోగిస్తున్న భాషను మార్చుకోవాలని,ప్రజాస్వామ్యంలో నాయకులు హుందాతనంతో కూడిన రాజకీయ సంస్కృతిని పాటించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ సూచించారు. రాజకీయ ప్రత్యర్థులను జంతువులతో పోల్చడం వంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తాయని, అలాంటి వ్యాఖ్యలు ప్రజల్లో రాజకీయాల పట్ల తప్పుదారి పట్టించే అభిప్రాయాన్ని కలిగిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఆదివారం గౌరీ సతీష్ మాట్లాడుతూ ప్రజా జీవితంలో ఉన్న నాయకులు తమ ప్రతి మాటపై బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాల్లో సిద్ధాంతపరమైన భేదాభిప్రాయాలు,విధానాలపై విమర్శలు సహజమే అయినప్పటికీ,వ్యక్తిగత విమర్శలు, అవమాన కర వ్యాఖ్యలు, జంతువులతో పోల్చే వ్యాఖ్యానాలు ప్రజాస్వామ్యా నికి ఏమాత్రం శోభనివ్వవని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలు నాయకుల నుంచి సంయమనం, పరిపక్వత, బాధ్యతాయుతమైన వైఖరిని ఆశిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఎన్నుకున్న నాయకులు సమాజానికి ఆదర్శంగా నిలిచేలా మాట్లాడాలని, ప్రజా వేదికలను పరస్పర దూషణలకు కాకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి వినియోగించాలని సూచించారు.

**కేసీఆర్ అసెంబ్లీ ఎందుకు రావడం లేదు..**



మాజీ ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై కూడా గౌరీ సతీష్ విమర్శలు గుప్పించారు. ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీకి హాజరై ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించడం,ప్రజా సమస్య లను సభలో లేవనెత్తడం ఆయన రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని అన్నారు. అయితే రైతుల ఇబ్బందులు, నిరుద్యోగ యువత ఉపాధి సమస్యలు, మహిళల సంక్షేమం,పెరుగుతున్న నిత్యావసర వస్తు వుల ధరలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వంటి కీలక అంశాలపై చర్చించాల్సిన సమయంలో కేసీఆర్ అసెంబ్లీకి దూరంగా ఉండటం బాధ్యతారా హిత్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రతిపక్షం పాత్ర కేవలం ప్రభుత్వాన్ని విమర్శించడం మాత్రమే కాదని,ప్రజల తరఫున సమస్యలను లేవనెత్తి వాటి పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం కూడా ముఖ్య బాధ్యతేనని ఆమె పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రజాస్వామ్యానికి ఆలయ మని,అలాంటి వేదికకు దూరంగా ఉండి బయట రాజకీయ విమర్శలు చేయడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతులు పంట లకు గిట్టుబాటు ధరలు, సాగునీరు, రుణమాఫీ, నిరుద్యోగు లకు ఉద్యోగ అవకాశాలు,మహిళల సంక్షేమ పథకాలు, గ్రామీణ మౌలిక సదుపాయాలు వంటి అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి అంశాలపై అధికార, ప్రతిపక్షాలు సభలో చర్చించి ప్రజలకు ఉపయోగ పడే నిర్ణయాలు తీసుకునేలా కృషి చేయాలని సూచించారు. రాజకీయాల్లో పరస్పర గౌరవం, హుందాతనం, సంయమనం ఉంటేనే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని గౌరీ సతీష్ అన్నారు.వ్యక్తిగత దూషణలు, రెచ్చగొట్టే వ్యాఖ్యల కంటే ప్రజల జీవితాలను ప్రభావితం చేసే అంశాలపై చర్చించడం రాజకీయ నాయకుల బాధ్యత అని పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే అన్ని రాజకీయ పార్టీల లక్ష్యంగా ఉండాలని, అధికార పక్షం,ప్రతిపక్షం రెండూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్మాణాత్మక రాజకీయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని గౌరీ సతీష్ పిలుపునిచ్చారు.

# రైతు ఆశీర్వాద సభ పోస్టర్ ఆవిష్కరించిన వైరా ఎమ్మెల్యే

**ఏన్కూరు, (జర్నలిస్ట్ ఫైల్) :** మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురంలో ఈ నెల 30న జరగనున్న రైతు ఆశీర్వాద సభ పోస్టర్‌ను ఏన్కూర్ మండల కేంద్రంలోని కమ్మవారి కళ్యాణ మండపంలో ఆదివారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆవిష్కరించారు. సభను విజయవంతం చేసేందుకు నాయకులు సమన్వయంతో పనిచేయాలని, రైతు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు మండల ఇన్‌చార్జి రోశయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ చైర్మన్ లచ్చిరాం నాయక్, జిల్లా కమిటీ కార్యదర్శులు కొప్పుల ప్రభావతి రెడ్డి, సామేలు, మాజీ ఎంపిటిసి మేడా ధర్మారావు, మాజీ మార్కెట్ చైర్మన్ లాలూ నాయక్, మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, నల్లమల శివకుమార్, ఓబిసి మండల



అధ్యక్షుడు మొగిలి నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ మాలోత్ నరసింహారావు, చిన్న స్వామి,పంతగాని నరేష్, సర్పంచులు,ఉప సర్పంచులు, మండల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దప్పిక తీర్చడానికి స్వంత నిధులతో నూతన బోరు వేచిన కార్తిక్ రెడ్డి

**రాజేంద్ర నగర్, (జర్నలిస్ట్ ఫైల్) :** మైలార్దేవ్ పల్లి డివిజన్ వాంబే కాలనీ,రాజీవ్ గృహకల్ప లో బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పి,కార్తిక్ రెడ్డి 3 బోర్లు ఎండిపోవడం జరిగింది. ఈ విషయం కార్తీక్ రెడ్డి దృష్టికి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్ తీసుకుపోవడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి స్వంత నిధులతో నూతన బోర్ వేయించారు. విత్ బోర్ మోటర్ 2,25000/- రూపాయలతో దీనిని కాలనీ ప్రజల,పార్టీ నాయకుల సమక్షంలో ప్రారంభించారు.ఈ కార్యక్ర



మంలో కోలన్ సుభాష్ రెడ్డి,డి,రమేష్,అధ్యక్షులు వెంకటేష్,లక్షి రాజ్,రాము యాదవ్, రాజేష్ యాదవ్,రఘు యాదవ్, జయమ్మ, లక్ష్మమ్మ, జగన్,నరేష్,శేఖర్,మధుచారీ,సరిత మ హేష్, చిరంజీవి, ప్రవీణ్, ఈ శ్వర్, ప్రవీణ్ గౌడ్,జగదీష్,రవీందర్ యాదవ్,అరుణ,వెంకటమ్మ,శ్యామల,ధనలక్షి ,నిరోషా,ఉదయ్, సాయి,సతీష్,పూజ,గోదావరి,జయంతి,శాంతమ్మ,వెంకటయ్య,చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్, రాజు,నరేష్,సాయి,నవీన్,విశాల్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో మొదటి వార్షికోత్సవం

## - మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్.

**రాజేంద్ర నగర్, (జర్నలిస్ట్ ఫైల్) :** కిస్మత్ పూర్ లోని ఇందిరమ్మ కాలనీలో శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో మొదటి వార్షికోత్సవం కార్యక్రమం గత మూడు రోజులుగా మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది చివరి రోజు చండీ హోమము కుంకుమార్చన అన్నప్రసాదం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మాజీ మేయర్ మహేందర్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ రాందాస్ ముదిరాజ్,మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్,నాయకులు పాపయ్య యాదవ్,మాధవరెడ్డి,జగదీష్ గౌడ్,భీమార్జున్ రెడ్డి,అర్జున్ గౌడ్,సుమన్ హరీష్,కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది.వివిధ కాలనీలకు చెందిన మహిళలు పాల్గొని అమ్మవారి పూజలు అర్చనలు చేయడం జరిగిందన్నారు.



# డిసిఎంఎస్ లో అక్రమాలు అవాస్తవం

## - డిసిఎంఎస్ ఇన్ చార్జి మేనేజర్

**ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్):** ఖమ్మం డిసిఎంఎస్ అక్రమాలు అవాస్తవం అని డిసిఎంఎస్ ఇన్ చార్జి మేనేజర్ పేర్కొన్నారు. ఆయన ఆదివారం ప్రతికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం డిసిఎంఎస్ కి సంబంధించి వడ్ల కొనుగోలులో అక్రమాలు అనే శీర్షికపై వివరణ ఇచ్చారు. డిసిఎంఎస్ ఖమ్మం ఆధ్వర్యంలో చేసిన వడ్ల కొనుగోలు గత నాలుగు సంవత్సరాలలో చేసిన వ్యాపారం విలువ కేవలం నాలుగు కోట్ల మాత్రమే అని తెలిపారు. వడ్ల కోనుగోలు లో రూ పది కోట్లకు పైగా అక్రమాలు అనేది పూర్తిగా అవాస్తవం అని తెలిపారు. ఏఓ, ఏఈఓ ల లాగిన్ ఐడిలు కేవలం ఏఓ, ఏఈఓ ల ఆధార్ కార్డు కి అనుసంధానం మై ఉండటం వలన ప్రతి సందర్భంలో వారికి మాత్రమే ఓటిపి వెళ్ళుతుంది. కావున వారి ఐడిలు అనే మాట పూర్తిగా అవాస్తవం అని వివరించారు. వడ్ల కొనుగోలు సమయంలో రైతులు ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తీసుకుని వచ్చిన ధాన్యాన్ని కి ఎటువంటి తరగు ఉండదు అని తెలిపారు. కేవలం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేని ధాన్యానికి మాత్రమే తరుగు అనేది రైతుల ఇష్టపూర్వకంగా తీయటం జరుగుతుంది అని తెలిపారు. ధాన్యం తరుగులకు డిసిఎంఎస్ సంస్థకు ఎటువంటి సంబంధం లేదు అని తెలిపారు. వడ్ల కోనుగోలు ప్రక్రియలో భాగంగా ముందుగా పిఏసిఎస్ ద్వారా కోనుగోలు కేంద్రాల ఫోటోలు, మౌలిక వసతులు ఇతర విషయాలు ఆన్ లైన్ నందు అప్లోడ్ చేయటం జరుగుతుంది అని తెలిపారు. ఓపి ఎం ఎస్ ద్వారా రైతుల యొక్క రిజిస్ట్రేషన్ ను, ధ్యానం కోనుగోలు చేసిన అనంతరమే మిల్లులకు ధ్యానం సరఫరా చేయటం జరుగుతుంది అని తెలిపారు.ఆన్ లైన్ ద్వారానే సంబంధిత మిల్లులు ధ్యానం దిగుమతి యొక్క ఆమోదం తెలుపుతారు అని తెలిపారు. మిల్లురు యొక్క ఆమోదం తరువాత సివిల్ సప్లయ్ వారు ఆన్ లైన్ ద్వారానే రైతుల ధ్యానానికి సంబంధించిన నగదును రైతుల ఖాతాలోనే నేరుగా జమ చేయటం జరుగుతుంది అని తెలిపారు. ఇందులో ఎటువంటి అక్రమాలకు తావు ఉండదు అని తెలిపారు. ధ్యానం కోనుగోలు నిర్వహణ ప్రక్రియ పూర్తిగా ఆన్ లైన్ లో మాత్రమే జరుగుతుంది అని తెలిపారు. ధాన్యం కొనుగోలు మొత్తం ప్రక్రియలో సివిల్ సప్లై శాఖ అధికారులు మండల స్పెషల్ ఆఫీసర్లు తహసిల్దారు మరియు రెవెన్యూ శాఖ సిబ్బంది ఇతర ప్రభుత్వ అధికారుల యొక్క నిరంతరణ పర్యవేక్షణలో మాత్రమే జరుగుతుంది.ధాన్యం కొనుగోలు ప్రక్రియ నందు ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండదు.డిసిఎంఎస్ ఖమ్మం నందు పని చేస్తున్న సిబ్బంది గత ఎనిమిది సంవత్సరాలుగా సంస్థ యొక్క అభివృద్ధి కోసం పని చేస్తున్నారన్నారు. ఎప్పటికైనా తమను రెగ్యులర్ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తిస్తుంది అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. డిసిఎంఎస్ సంస్థ గతంలో వ్యాపార నిర్వహణ కోసం రూ పది కోట్లకు అప్పులు చేసింది అని తెలిపారు. గతంలో చేసిన అప్పుల్లో సుమారు నాలుగు కోట్ల రూపాయల అప్పులు వివిధ కార్పోరేషన్లులకు , బ్యాంకులకు చెల్లించటం జరిగింది అని తెలిపారు. అదే విధంగా గత పదహేరు సంవత్సరాల నుండి డిసిఎంఎస్ ఖమ్మం నందు పని చేసి ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు, చనిపోయిన ఉద్యోగులకు సంబంధించిన పాత బకాయిలు అయినటువంటి జీతాలు, పిఎఫ్, గ్రాడ్యూటీలు, పెన్షన్లు, ఇతర బకాయిలు సుమారు కోటి రూపాయల మేర చెల్లించటం జరిగింది అని తెలిపారు. డిసిఎంఎస్ ఖమ్మం వారు ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వడ్ల కోనుగోలు, మొక్కజొన్న కోనుగోలు, కందులు, పెసలు కోనుగోలు ఎరువులు, విత్తనాలు , పురుగు మందుల వ్యాపారం నిర్వహిస్తోంది అని తెలిపారు. ప్రభుత్వ ఆదేశించిన ప్రతి వ్యాపారాన్ని ఎటువంటి అవకతవకలు లేకుండా పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావాలని కొందరు డిసిఎంఎస్ సంస్థ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు అని తెలిపారు. సంస్థ పై బురద జల్లే వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోనేందుకు డిసిఎంఎస్ సిద్దం అవుతోంది అని తెలిపారు.

# ప్రతిభావంతులకు విశ్వస్ఫూర్తి - విశ్వకీర్తి అవార్డులు

**ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) :** ఖమ్మం నగరం గాంధీ చౌక్ లోని వర్తక సంఘం భవనంలో విశ్వకర్మ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 2026 విద్యా సంవత్సరానికి గాను టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు విశ్వస్ఫూర్తి, విశ్వకీర్తి అవార్డులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా జూనియర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో 98.16 పర్సంటేజ్ మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచిన నంచర్ల వేద వ్యాస్ ను ఆయన తల్లిదండ్రులను శాలువా కప్పి ఘనంగా సత్కరించి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేశారు. విద్యార్థులు విద్యలో ప్రతిభతో పాటు ఉన్నత విలువలను అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని వక్తలు ఆకాంక్షించారు. అత్యుత్తమ మార్కులు సాధించడంలో ప్రతిభ చూపిన 70 మందికి పైగా విద్యార్థులు ఈ పురస్కారాలు అందుకున్నారు. ఈ కార్య




క్రమంలో వేవా రాష్ట్ర, జిల్లా నాయకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు వేస్తున్న ఎన్ సీ సీ ఎయిర్ వింగ్ కాండేట్ బండి అక్షయ గౌడ్

**శామీర్‌పేట, (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో సికింద్రాబాద్ పీజీ కాలేజీకి చెందిన ఎన్ సీ సీ విద్యార్థులు పలు ప్రాంతాల్లో జరిగిన పోలింగ్ కేంద్రాలకు సహాయ సహకారాలు అందించారు. పిజి లకు చెందిన ఎన్ సీ సీ ఎయిర్ వింగ్, ఆర్మీ విభాగాలకు చెందిన 50 మంది ఎన్ సీసీ విద్యార్థులు పల్స్ పోలియో కేంద్రాల వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తూ అధికారులకు సిబ్బందికి సహకరించారు.



# మదిని తాకిన మధుర స్వరాలు

**ఖమ్మం, జూన్ 29 (జర్నలిస్ట్ ఫైల్) :** స్వరాజ్ ఆర్ట్స్ అండ్ ఈవెంట్స్ ఆదివారం రాత్రి ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన స్వరాజ్ మధుర స్వరాలు




ప్రేక్షకుల మదిని పరవశంలో ముంచెత్తాయి. గాయకులు వంజా మాలతినాయుడు,వీవీ రెడ్డి,లక్ష్మీనారాయణాచార్యులు, మోహనకృష్ణ, వసంత్, దేవమణి,కుటుంబరావు,కీర్తన,స్నేహ,భౌమిక్ సాయి ఆలపించిన గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ముఖ్యంగా సీతారాముల కళ్యాణం గీతాన్ని గాయనీమణులంతా ప్రత్యేక వస్త్రధారణతో కలసి పాడిన గీతం బృందగానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.భక్తిగీతాల గాయకుడు రాయల నాగసాయి వ్యాఖ్యానం అందించారు.

# అలరించిన 'నా పాట పంచామృతం'



**ఖమ్మం, జూన్ 29 (జర్నలిస్ట్ ఫైల్) :** స్వరాజ్ ఆర్ట్స్ అండ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఆదివారం పగలు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన నా పాట పంచామృతం అనే సినీ గీతామృతం అలరించింది.సీనియర్ గాయకులు వీవీ రెడ్డి,లక్ష్మీప్రసన్న,దేవమణి,బాలు స్వరాలు వసంత్,జి. నాగభూషణం,వెంకటనరసయ్య,లక్కీ స్వరూప,కుటుంబరావు,భౌమిక్ సాయి,శేఖర్ బాబు,శంకర్,కల్యాణి, శకుంతల,పావని,మాధవి ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి.సంస్థ అధినేత కుటుంబరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించగా భక్తిగీతాల గాయకుడు రాయల నాగసాయి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# చిత్రలేఖన పోటీకి అనూహ్య స్పందన



**ఖమ్మం, జూన్ 29 (జర్నలిస్ట్ ఫైల్) :** స్వరాజ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన పర్యావరణం పరిరక్షణ అంశంపై జరిగిన చిత్రలేఖన పోటీకి బాలల నుంచి అనూహ్య స్పందన లభించింది. నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన బాల బాలికలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. 50 మందికి పైగా చిన్నారులు ఈ పోటీలో పాల్గొనడం విశేషం. ఖమ్మంలో సృజనాత్మకతను వెలికితీసే చిత్రలేఖన పోటీ జరగక చాలా కాలం కావడంతో ప్రస్తుతం నిర్వహించిన కార్యక్రమానికి స్పందన లభించింది. సెయింట్ జోసఫ్ హైస్కూల్ డ్రాయింగ్ మాస్టర్ దేవరాజు,ప్రముఖ మెజీషియన్ కెవి చారి స్కౌట్స్ అండ్ గైడ్స్ లీడర్ మైలవరపు గిరిజాదేవి ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా స్వరాజ్ ఆర్ట్స్ కుటుంబరావు పర్యవేక్షించారు.

## ఉత్తమ విద్యార్థులకు విశ్వస్ఫూర్తి, విశ్వకీర్తి అవార్డులు




**ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) :** ఖమ్మం వర్తక సంఘం భవనంలో విశ్వకర్మ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు విశ్వస్ఫూర్తి, విశ్వకీర్తి అవార్డులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా జూనియర్ ఇంటర్మీడియట్ బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచిన ఇటికాల సాయి విశ్వనాథ్ను ఆయన తల్లిదండ్రులతో కలిసి ఘనంగా సత్కరించి, ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేశారు. విద్యార్థులు విద్యలో ప్రతిభతో పాటు ఉన్నత విలువలను అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని వక్తలు ఆకాంక్షించారు. మార్కులు సాధించడంలో అత్యుత్తమ ప్రథమ చూపిన 70 మందికి పైగా విద్యార్థులు ఈ పురస్కారాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎస్ఈ శ్రీనివాసాచారి, పీజీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ పాపాచారి, వీఈడబ్ల్యూఏ బాధ్యులు గురు బ్రహ్మం, వజ్రాల కిరీటి, సువర్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జూన్ 29 (జర్నలిస్ట్ ఫైల్) :**
రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ గణేష్ నగర్ లోని మండల పరిషత్ పాఠశాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని,పోలియో మహమ్మారి లేని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది,స్థానిక నాయకులు మరియు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వెల్జాల్ లో ఇందిరమ్మ ఇంటి స్లాబ్ ప్రారంభించిన ఇంద్రమ్మ కమిటీ సభ్యులు



**తలకొండపల్లి, జూన్ 29 (జర్నలిస్ట్ ఫైల్) :**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో స్థానిక శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఆదివారం పుల్జాల శివలీలా భర్త పేరు బాల్ చెన్నయ్య ఇంద్రమ్మ ఇంటి స్లాబ్ కు పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి,మాజీ ఎంపీటీసీ ఎం అంబాజీ ,అంజయ్య గౌడ్,నాయకులు ,తిరుమణి కృష్ణయ్య గౌడ్,లకు మల్ల మల్లేష్, వద్దె రాజు,వద్దె వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం మండలంలో వంద శాతం విజయవంతమైన పల్స్ పోలియో కార్యక్రమం!



**తిరుమలాయపాలెం, (జర్నలిస్ట్ ఫైల్) :** మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలు, అనుబంధ గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతమైనది వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో క్షేత్రస్థాయిలో విస్తృతంగా శ్రమించి లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.మండలంలోని ప్రధాన ఆరోగ్య కేంద్రాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి:సుబ్లేడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC)మొత్తం బూత్‌లు: 23మొత్తం పోలింగ్ కేంద్రాలలో ఐదేళ్లలోపు పిల్లలు : 2,655 చుక్కలు వేయించుకున్నారు పాతర్లపాడు ఆరోగ్య కేంద్రంమొత్తం బూత్‌లు32 : 2998 మందీ చిన్నారులు ఈరోజు చుక్కలు వేయించుకున్నారు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు ప్రతి ఒక్క బిడ్డకు పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. వర్షాలు లేదా ఇతర ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రులకు ముందస్తుగా అవగాహన కల్పించడం వల్లే ఈరోజు బూత్‌లన్నీ పిల్లలతో కళకళలాడాయి. నూటికి నూరు శాతం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, రాబోయే తరాలకు పోలియో రహిత సమాజాన్ని అందించడంలో తిరుమలాయపాలెం మండలం ఆదర్శంగా నిలిచింది ఈ కార్యక్రమం లో వైద్య విధాన పరిషత్ సూపర్నెంట్ కృప ఉషశ్రీ, సుబ్లేడు వైద్యురాలు డాక్టర్ వసుంధర, పాతర్లపాడు వైద్యులు అవినాష్ , ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ పి హెచ్ ఎన్ విజయ కుమారి, హెల్త్ సూపర్వైజర్స్ మాధవి కుమారి, మానస,ఏఎన్ఎంలు సుభద్ర, పార్వతి, ఉపేంద్ర ఆశాలత నాగేంద్ర స్వాతి సత్యవతి మాజీ సర్పంచ్ భూక్య వీరన్న, జల్లేపల్లి సర్పంచ్ అన్నపర్తి రవి, జూపెడ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి ఎర్రగడ్డ సర్పంచ్ నల్లమల్ల కీర్తి నిరన్ కుమార్ బచ్చోడు సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్ హస్నాబాద్ సర్పంచ్ కొవ్వూరి పద్మ సత్తిరెడ్డి బీరోలు సర్పంచ్ గుమ్మడి దేవ బిక్షం మేడిదపల్లి సర్పంచ్ మోర అనిల్ రెడ్డి సోలిపురం సర్పంచ్ నునావత్ సమ్మక్క అశోక్ పిండిప్రోలు గ్రామ పంచాయతీ సర్పంచ్ కామల్ల సువార్త ఉపసర్పంచ్ చామకూరి రాజు, తిరుమలయపాలెం సర్పంచ్ ధారావత్ సుజాత హైదర్ సాయిపేట సర్పంచ్ సిమ్లా నాయక్ అన్ని గ్రామాల్లో అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## భవన నిర్మాణ కార్మికులకు రాజేంద్రనగర్ మండల సిపిఐ బిఓసి తరపున 50 మందికి లేబర్ కార్డులు అప్లై



**రాజేంద్రనగర్, (జర్నలిస్ట్ ఫైల్) :** సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యాలయం ఏ ఆర్ దేవరాజ్ భవన్ లో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులను అప్లై చేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి సిపిఐ రాజేంద్రనగర్ కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి,సిపిఐ జిల్లా సమితి సభ్యులు జె ఆనంద్ గౌడ్,మండల సహాయ కార్యదర్శి జె విజయ్ ఆనంద్ గౌడ్,ఏఐటీయూసీ రాజేంద్రనగర్ మండలం అధ్యక్షులు ఎండి సలీం,సిపిఐ కార్యాలయం కార్యదర్శి జి సత్యం,మండల కౌన్సిల్ సభ్యులు జె సదానంద గౌడ్,శ్రీరాములు,గంగారం దర్శనాల శ్రీనివాస్,ప్రభాకర్,మణెమ్మ మధు,భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ..భవన నిర్మాణ కార్మికులు రాజేంద్రనగర్ మండలంలో వివిధ లేబర్ అడ్డాలో లేబర్ కార్డు లేకుండా చాలా మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని భవన నిర్మాణ కార్మికులు అందరూ లేబర్ కార్డులు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మికులు ఎలా లబ్ధి పొందాలో వారు వివరించారు.భవన నిర్మాణం కార్మికులు లేబర్ అడ్డాలు మండలంలో రాజేంద్రనగర్ లేబర్ అడ్డా హైదర్గూడా లేబర్ అడ్డా చింతల్ మెట్ లేబర్ అడ్డా బుద్వేల్ లేబర్ అడ్డాల నుంచి భవన నిర్మాణ కార్మికులకు రాజేంద్రనగర్ మండల సిపిఐ బిఓసి తరపున 50 మందికి లేబర్ కార్డులు అప్లై చేయడం జరిగింది.

## జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కు ఘన స్వాగతం పలికిన బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**రాజేంద్రనగర్, (జర్నలిస్ట్ ఫైల్) :** తెలంగాణలో మూడు రోజుల పర్యటనలో భాగంగా భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ ఆదివారం రంగారెడ్డి జిల్లా బీజేపీ నూతన జిల్లా పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేశారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కండువా కప్పి ఆత్మీయంగా స్వాగతం పలికారు.గతంలో ఢిల్లీలో జరిగిన భేటీని ఈ సందర్భంగా జ్ఞాపకం చేసుకుంటూ జాతీయ అధ్యక్షులతో ఆత్మీయంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు,జాతీయ ప్రధాన కార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్,రాష్ట్ర సహ ఇన్‌చార్జ్ అభయ్ పాటిల్,రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్ తివారి, శాసనసభ పక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి,వీరేందర్ గౌడ్,జిల్లా ఇన్‌చార్జ్ రఘునాథ్ రావు,డా.కాసం వెంకటేశ్వర్లు,బూర నర్సయ్య గౌడ్,జిల్లా అధ్యక్షుడు రాజు భూపాల్ గౌడ్,జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహా రెడ్డి,అందె బాబయ్య,రాష్ట్ర నాయకులు బుక్క వేణుగోపాల్ తో పాటు పలువురు పార్టీ నాయ కులు, ప్రజాప్రతినిధులు, కార్య క ర్త లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ మూడు రోజుల తెలంగాణ పర్యటన రాష్ట్ర రాజకీయాల్లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు పార్టీ సంస్థాగత బలోపేతానికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు.బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్ఠం చేస్తూ,కాంగ్రెస్ పార్టీతో పాటు కుటుంబ రాజకీయాలను ప్రోత్సహించే పార్టీల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ మరింత దూకుడుగా పనిచేస్తుందని పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లాలో పార్టీ విస్తరణకు,కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపేందుకు ఈ పర్యటన ఎంతో కీలకమని అన్నారు.అనంతరం రంగారెడ్డి జిల్లా నూతన బీజేపీ కార్యాలయం నుంచే తెలంగాణ రాష్ట్రంలోని మరో ఎనిమిది జిల్లా పార్టీ కార్యాలయాలను జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హాజరై జాతీయ అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు.

## సిరికొండలో ఎస్సీ వర్గాలకు స్మశాన వాటిక కరువు.. మృతదేహాల అంత్యక్రియలకు తీవ్ర ఇబ్బందులు

**నిజామాబాద్, జూన్ 29 (జర్నలిస్ట్ ఫైల్) :**
సిరికొండ మండల కేంద్రంలో నివసిస్తున్న ఎస్సీ వర్గాలకు చెందిన మాల, మాదిగ, గోసంగి కులాల ప్రజలు స్మశాన వాటిక లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ ఎస్సీ మోర్చా సిరికొండ మండల అధ్యక్షుడు బందెల ధర్మపురి ఆవేదన వ్యక్తం చేశారు.మండల కేంద్రంలో ఎవరైనా మరణిస్తే, మృతదేహాన్ని దహనం చేయడానికి సరైన స్మశాన స్థలం లేక పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇది సామాజికంగా ఎంతో బాధాకరమైన పరిస్థితి అని పేర్కొన్నారు.సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ఎస్సీ వర్గాలకు ప్రత్యేక స్మశాన వాటిక కోసం స్థలం కేటాయించి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యను ఆలస్యం చేయకుండా పరిష్కరించి, ప్రజలకు గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహించే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు



## మంత్రి లోకేష్ చొరవతో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**మంగళగిరి(జర్నలిస్ట్ ఫైల్ ) :** రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) చెక్కులను మంగళగిరి పట్టణంలోని రత్నాల చెరువు, లక్ష్మీ నరసింహ కాలనీలలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నాయకులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా దామర్ల కళ్యాణికి రూ.40,000, అన్నం శ్రీరామయ్యకు రూ.35,514, పఠాన్ ఖాజా మొహిద్దీన్‌కు రూ.31,218, బడిమిల్లి దేవికి రూ.23,920 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందని, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమం లో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, 22 వ వార్డు అధ్యక్షులు కాసిన కొండలరావు,21 వ వార్డు అధ్యక్షులు వంగర రమేష్,పట్టణ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వడిశా నరేష్ ,22 వ వార్డు కార్యదర్శి బలభద్ర రమేష్ , గంటా దుర్గా ప్రసాద్,సింహాద్రి బేబీ రాణి, జుట్రూ ఏడుకొండలు,చేరుపల్లి లక్ష్మీ, నాగులపల్లి మల్లేశ్వరరావు,తాడికొండ నాగరాజు ,పుట్ట జగన్నాథం ,జయలక్ష్మి, దైదా యాకోబు, గుంటి ప్రతాప్, షేక్ సుభానీ, అందే వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులందరికి నూరు శాతం పోలియో చుక్కలు వేయడమే లక్ష్యం



○ వైద్యాధికారి డాక్టర్ పరిశపోగు హనోక్ బాబు

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్ ) :** జాతీయ పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఆలపాటినగర్ , పినపాడు,సుందరయ్య నగర్ ప్రాంతాల్లో పినపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్యసిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో డాక్టర్ పరిశపోగు హనోక్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో కేంద్రాలలో పోలియో చుక్కలు వేయించుకొనని వారికి ఇంటింటికి తిరిగి చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ఆయన అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని తద్వారా పోలియో రహిత భారత దేశ నిర్మాణానికి అందరూ సహకరించాలని డాక్టర్ హనోక్ బాబు కోరారు. కార్యక్రమంలోయుయల్ బి సబ్ యూనిట్ ఆఫీసర్ అందె బాలచంద్రమౌళి, శ్రీకంత ఉమాకాంత్, ఆరోగ్య సిబ్బంది ఆశావర్కర్లు బి .శ్రీలత,నర్సింగ్ కళాశాలవిద్యార్థులు భార్గవి,నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## 2025లో బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి

○ పెండింగ్ జీతాలు విడుదల చేయాలని ఏపీటీఎఫ్ డిమాండ్

**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్) :**2025లో బదిలీల చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత మే నెలలో నిర్వహించిన ఉపాధ్యాయుల బదిలీల్లో కొత్త స్థానాలు పొందిన పలువురు ఉపాధ్యాయులు ఇప్పటికీ పాత పాఠశాలల్లోనే పనిచేస్తున్నారని, వారిని వెంటనే రిలీవ్ చేసి బదిలీ అయిన స్థానాలకు పంపాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు జి. హృదయ రాజు, ప్రధాన కార్యదర్శి ఎస్. చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీల ప్రక్రియ పూర్తయి ఏడాదికి పైగా గడిచినా అమలు కాకపోవడం సరికాదని పేర్కొన్నారు.

శ్రీకాకుళం, చిత్తూరు, కర్నూలు, అనంతపురం సరిహద్దు ప్రాంతాల్లోని ఒరియా, కన్నడ, తమిళ మీడియం ఉపాధ్యాయుల స్థానాల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించి సంబంధిత ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని కోరారు. వర్క్ అడ్జస్ట్‌మెంట్ ద్వారా ఉపాధ్యాయులను తప్పనిసరిగా బదిలీ చేస్తామని విద్యాశాఖ హామీ ఇచ్చినా అమలు కాలేదని తెలిపారు. మున్సిపల్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేక తీవ్ర కొరత నెలకొన్నందున, కొత్త నియామకాలు జరిగే వరకు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అలాగే 2025 డిసెంబర్ నుంచి ఉన్నత పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న వాచ్‌మెన్ జీతాలను వెంటనే విడుదల చేయాలని ఏపీటీఎఫ్ డిమాండ్ చేసింది. ఉపాధ్యాయుల కొరత, బదిలీల పెండింగ్, వాచ్‌మెన్ జీతాల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వ్యవస్థకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరింది.

## రెండో దశ ఉద్యమ కార్యాచరణపై

### సీఎం కార్యాలయానికి వినతిపత్రం అందజేసిన ఆర్టీసీ జేఏసీ

**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్) :** ఏపీపీటీడీ (ఆర్టీసీ) ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రకటించిన రెండో దశ ఉద్యమ కార్యాచరణ వివరాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయంతో పాటు చీఫ్ సెక్రటరీ, రవాణా శాఖ మంత్రి, టీఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్-కమ్-మేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయాలకు సోమవారం వినతిపత్రాల రూపంలో సమర్పించినట్లు జేఏసీ కన్వీనర్లు వై. శ్రీనివాసరావు, పలిశెట్టి దామోదరరావు తెలిపారు.

ఏపీఎస్ఆర్టీసీలో ప్రైవేట్ ఆపరేటర్ల ద్వారా ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టి సంస్థను దశలవారీగా ప్రైవేటీకరించే చర్యలను జేఏసీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం, పెండింగ్ డిమాండ్ల సాధన, సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల హక్కుల రక్షణ కోసం రెండో దశ ఉద్యమ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు.

జేఏసీ ప్రకటించిన ఉద్యమ షెడ్యూల్‌ను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

ప్రభుత్వం స్పందించకపోతే ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా రెండో దశ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జేఏసీ కన్వీనర్లు వై. శ్రీనివాసరావు, పలిశెట్టి దామోదరరావు హెచ్చరించారు.

## రైతాంగ సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు (జర్నలిస్ట్ ఫైల్) :** రైతాంగ సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, దేశానికి వెన్నెముకైన రైతు సుఖసంతోషాలతో ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. రైతులు ప్రకృతితో మమేకమై వ్యవసాయ పనులను ప్రారంభించే ఏరువాక పండుగకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని పేర్కొన్నారు. వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్ యోజన కింద రైతులకు ఏటా రూ.20 వేల పెట్టుబడి సాయం అందిస్తున్నామని, ఈ ఏడాది తొలి విడత సాయం ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. రైతులు విక్రయించిన ధాన్యానికి 6 నుంచి 48 గంటల్లోనే నగదు వారి ఖాతాల్లో జమ చేసే విధానాన్ని అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన ధాన్యం బకాయిలను కూడా ప్రస్తుత ప్రభుత్వం చెల్లించి రైతులకు భరోసా కల్పించిందన్నారు.

వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు సబ్సిడీపై ఆధునిక వ్యవసాయ పరికరాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడంతో పాటు డ్రోన్ల వినియోగం, మార్కెట్ అనుసంధానం వంటి చర్యలను ప్రభుత్వం చేపట్టిందని దుర్గేష్ తెలిపారు. రైతులకు చేదోడువాదోడుగా ఉండే పశువుల సంరక్షణ కోసం గోకులాల నిర్మాణాన్ని కూడా చేపట్టామని చెప్పారు. రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని మంత్రి సూచించారు. శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించడం ద్వారా స్థిరమైన ఆదాయంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సలహాలు, సహకారంతో ఆధునిక వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతాంగానికి అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి కందుల దుర్గేష్ భరోసా ఇచ్చారు.

## ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారమే పీజీఆర్ఎస్ లక్ష్యం



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్ ) :** ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు వారి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడమే పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి 181 వినతులు, ఫిర్యాదులను స్వీకరించి వాటి వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా జిల్లా పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం కలుగుతోందని పేర్కొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి న్యాయమైన పరిష్కారం అందించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా స్పందించడం పోలీసు శాఖ బాధ్యత అని తెలిపారు. స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే ఆన్‌లైన్ ద్వారా సంబంధిత పోలీసు స్టేషన్లకు పంపించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, పరిష్కారం అనంతరం ఫిర్యాదుదారులకు సమాచారం అందించి వారి అభిప్రాయాన్ని తెలుసుకోవాలని సూచించారు.

ఫిర్యాదుదారులకు సమాచారం ఇవ్వకుండా ఏ ఫిర్యాదునూ మూసివేయరాదని, ఒకసారి వచ్చిన సమస్య మళ్లీ పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎస్పీ సూచించారు. కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు ఫిర్యాదుల నమోదు ప్రక్రియలో పోలీసు సిబ్బంది పూర్తి సహకారం అందించారు.

ఈ సందర్భంగా గుంటూరులోని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వామి జ్ఞాన ప్రసన్న నేతృత్వంలో సుమారు 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు, వృద్ధులు, నిరుపేదలకు ఈ కార్యక్రమం ఉపయోగకరంగా నిలిచిందని ఎస్పీ తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వామ్యమైన ట్రస్ట్ ప్రతినిధులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు జి.వి. రమణమూర్తి, ఏ. హనుమంతు, డీఎస్పీలు శ్రీనివాస్ రెడ్డి, బెల్లం శ్రీనివాస్, పీజీఆర్ఎస్ సీఐ బిలాలుద్దీన్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం సహించం: కమిషనర్ మయూర్ అశోక్

○ నిర్దేశిత గడువులోగా అర్జీల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు




**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్ ) :** ప్రజల నుంచి అందిన అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని, ప్రజా సమస్యల పట్ల అలసత్వం ప్రదర్శించే అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పవని గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ కె. మయూర్ అశోక్ హెచ్చరించారు. సోమవారం జీఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను నేరుగా స్వీకరించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి శాశ్వత పరిష్కారాలు చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పీజీఆర్ఎస్‌తో పాటు ఇతర వేదికల ద్వారా అందిన అర్జీల పరిష్కార పురోగతిపై ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. కేవలం కాగితాలపై లేదా ఆన్‌లైన్ రికార్డుల్లో అర్జీలు పరిష్కరించినట్లు చూపించడం సరికాదని, దరఖాస్తుదారుడు సంతృప్తి చెందేలా పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

పారిశుధ్యం, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణ స్పందన ఉండాలని సూచించారు. సమస్య పరిష్కారంలో సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే వాటి వివరాలను దరఖాస్తుదారులకు తెలియజేసి ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా అర్జీలను పరిష్కరించని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ ద్వారా మొత్తం 56 అర్జీలు అందాయని కమిషనర్ తెలిపారు. వీటిలో పట్టణ ప్రణాళిక విభాగానికి 10, ఇంజినీరింగ్ విభాగానికి 24, రెవెన్యూ విభాగానికి 13, ప్రజారోగ్య విభాగానికి 4, యూపీఏ సెల్‌కు ఒకటి, అకౌంట్స్ విభాగానికి 4 ఫిర్యాదులు వచ్చినట్లు వెల్లడించారు.

కార్యక్రమంలో అదనపు కమిషనర్ సాంబశివరావు, సీఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, సిటీ ప్లానర్ రాంబాబు, ఎస్ఈ (ఇన్‌చార్జి) సుందర్రామిరెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, డీసీపీ సూరజ్ కుమార్, ఈఈలు, మేనేజర్ బాలాజీ బాషా తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతకు అత్యవసర సేవలపై విస్తృత అవగాహన కల్పించాలి

○ జిల్లా కలెక్టర్ సియం సాయికాంత్ వర్మ



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్ ) :** మహిళలు, చిన్నారులు, వృద్ధులు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ సేవలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లాకలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన "అత్యవసర సేవల నంబర్లు" పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ప్రజలు అవసరమైన సమయంలో డయల్ 112 (అత్యవసర సేవలు), 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్), 181 (మహిళా హెల్ప్‌లైన్), 1930 (సైబర్ మోసాల ఫిర్యాదులు), 108 (అంబులెన్స్ సేవలు), 15100(మహిళా శక్తి హెల్ప్‌లైన్), 14416(టెలి-మానస్ మానసిక ఆరోగ్య సహాయ సేవలు) వంటి హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ పోస్టర్లను ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, గ్రామ సచివాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో ప్రదర్శించి, ప్రతి ఒక్కరికీ ఈ సేవలపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి టి పి జి ప్రసూన , డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ శ్రీవాణి, సఖి వన్ స్టాప్ సెంటర్ అధికారులు శాంతి భూషణ గోపి, భువనేశ్వరి పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్‌లో మెప్మా ఆర్పీల సేవలను వినియోగించుకోవాలి

○ గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్ ) :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ కార్యక్రమంలో మెప్మా ఆర్పీల సేవలను వినియోగించుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే,, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సోమవారం స్థానిక తూర్పు కార్యాలయంలో మెప్మా సీఓలు, సీఎంఎలతో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో సర్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో బూత్ లెవెల్ అధికారులకు కొందరు ఓటర్లను గుర్తించడం కష్టతరంగా మారుతుందని చెప్పారు ఈ క్రమంలో ప్రతి ప్రాంతంపై పూర్తి అవగాహన ఉన్న మెప్మా ఆర్పీల సేవలను సర్ ప్రక్రియలో వినియోగించుకుంటే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఇప్పటికే బీఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను అందించారని, వాటిని తిరిగి తీసుకోవాల్సి ఉందని చెప్పారు. ఈ క్రమంలో బూత్ లెవెల్ అధికారులు మిగిలిన ఫారాలను పంపిణీ చేస్తుంటే ఆర్పీలు పూర్తి చేసిన పారాలలో తీసుకోవడానికి వీలుంటుందని అన్నారు. కొన్ని ప్రాంతాలలో ఓటర్లు వివిధ పనులు కోసం వేరే ప్రాంతాలకు వెళ్లి ఉండవచ్చని, వారి వివరాలను ఆర్పీల దగ్గర ఉంటాయని చెప్పారు. ఈ క్రమంలో సర్ ప్రక్రియ సజావుగా సాగేందుకు ఆర్పీల అవసరం ఉందని సూచించారు

సత్ప్రక్రియ ఎంతో పారదర్శకంగా సర్ ప్రక్రియకు తక్కువ సమయం ఉన్నందున ఓటర్లను గుర్తించేందుకు మెప్మా అర్పీల సహాయం తీసుకుంటే వేగవంతంగా ప్రక్రియ పూర్తి చేయొచ్చని సూచించాం. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ కార్యక్రమం ద్వారా స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారు చేయనున్నారని తెలిపారు. అనర్హులైన ఓటర్లను గుర్తించి తొలగించే అవకాశం ఉంటుందని చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి ఓటు జాబితాలో ఉండేలా చూసుకోవాలని సూచించారు. సర్ పై ఎలాంటి అనుమానాలకు తావులేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ స్పష్టం చేశారు.

## పౌర్ణమి పర్వ దినాన్ని పురస్కరించుకొని స్వామివారికి విశేష పూజలు



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్ ) :** పట్టణంలోని స్థానిక రామలింగేశ్వర పేటలోని శ్రీ దుర్గా పార్వతీ సమేతరామలింగేశ్వర స్వామి దేవస్థానంలో పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని విశేష పూజలు నిర్వహించి పౌర్ణమి మూలా నక్షత్రం సందర్భంగా విద్యార్థులకు పుస్తకము, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి హరి ప్రసాద్ మాట్లాడుతూ పౌర్ణమి మూలా నక్షత్రం సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కొండూరు శృంగేరి ,జ్యోతి దంపతుల సహకారంతో విద్యార్థులకు పుస్తకములను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది గౌరీ శంకర్, అర్చకులు వి రాఘవేంద్ర వరప్రసాద్ ,భక్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది :ప్రిన్సిపాల్ డా. సిస్టర్ శాంత




**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్ ) :** స్థానిక జె.యం.జె మహిళా కళాశాల ప్రాంగణంలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ శాంత మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డా. దాసరి విజయలక్ష్మీ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థుల చేత మొక్కలు నాటించడం జరిగిందని ఆమె తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలియజేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని ఆమె తెలిపారు. ఎన్.ఎస్.ఎస్. విద్యార్థినిలు మొక్కల సంరక్షణ బాధ్యతను తీసుకొని కళాశాల ప్రాంగణాన్ని పచ్చదనంతో నింపాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. సభ్యులు డా. కె అరుణ సుజాత ఫిజికల్ డైరెక్టర్, డా. పి జెన్నమ్మ తదితర విద్యార్థినులు పాల్గొన్నారు.

## సిబ్బంది కొరతతో అవస్థలు పడుతున్నా ఖాతాదారులు




**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్ ):** బ్రహ్మంగారిమఠం మండల కేంద్రం లోని వున్నటువంటి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సిబ్బంది కొరతతో ఖాతాదారులు అవస్థలు పడుతున్నారు. ముందుగా వున్న ఇద్దరు కర్ల్కు లు పదోన్నతి పొంది మరొక చోటుకు వెళ్లిపోయారు. ఒక పీల్డ్ ఆఫీసర్ బదిలీ అ-య్యారు.

ఖాతాదారులు ఎక్కువగా ఉన్నందు వలన సిబ్బంది తక్కువగా ఉండడం వలన బంగారు తనఖా పెట్టి వ్యవసాయ పనుల కు రుణం తీసుకొనే వాళ్లకు, వ్యవసాయ పాసుపుస్తకశీ పెట్టి తనఖా పెట్టి రుణం తీసుకోవాలన్న బ్యాంక్ లో పనులు కాక చంటి పిల్లలను తీసుకువచ్చే మహిళలకు గంటల గంటలు ఆలస్యంగా అవుతుండడం ఒక పని మీద వస్తే ఆ పని కాకపోవడంతో ఖాతాదారులు విసుగు చెందుతున్నారు.

ఇక నైనా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజ్మెంట్ చొరవ చూపి బ్రహ్మంగారిమఠం బ్రాంచ్ కు సిబ్బంది పంపిస్తారని ఖాతాదారులు ప్రజలు కోరుతున్నారు.

## 30న తెనాలిలో ఆర్థోపెడిక్ వికలాంగుల ఎంపిక కార్యక్రమం

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్ ) :** మోకాలి పైభాగం వరకు అవయవాలు కోల్పోయిన ఆర్థోపెడిక్ వికలాంగుల ఎంపిక కార్యక్రమం మంగళవారం తెనాలిలో జరుగుతుందని జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు ఎన్.వెంకటరవణప్ప తెలిపారు.

తెనాలి మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి జరుగుతుందని ఒక ప్రకటనలో చెప్పారు. అర్హత, అవసరం ఉన్న దివ్యాంగులు సదరం వైద్య ధృవీకరణ పత్రము, రేషన్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రము, ఆధార్ కార్డు, యు.డి.ఐ.డి (ఖణ×ణ)కార్డు ప్రతులు, రెండు ఫోటోలు, ఫోన్ నెంబర్ వివరాలతో హాజరు కావచ్చని చెప్పారు. వివరాలకు ఫోన్ నెంబరు: 0863-2323329 సంప్రదించవచ్చని వివరించారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## ఉద్యోగుల ఫ్రెండ్లీగా కూటమి ప్రభుత్వం



- సీఎం చంద్రబాబును కలిసిన వివిధ ఉద్యోగ సంఘాల నేతలు

**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్) :** ఉద్యోగులకు మేలు చేసేలా ఇటీవల కెబినెట్ తీసుకున్న నిర్ణయాలపై ఉద్యోగుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. 2004 సెప్టెంబర్ ముందు వివిధ నోటిఫికేషన్ల ద్వారా నియమితులైన ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీం వర్తింపచేయడం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కార్పొరేషన్లకు చెందిన సంస్థలు, గురుకులాలకు చెందిన ఉద్యోగులకు పదవి విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచడం వంటి నిర్ణయాలు తీసుకుంది. గత కెబినెట్లో ఈ నిర్ణయాలు తీసుకున్నప్పటి నుంచి ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సీఎం చంద్రబాబును కలుస్తూనే ఉన్నారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర సచివాలయంలో వివిధ ఉద్యోగ సంఘాలకు చెందిన ప్రతినిధులు మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ నేతృత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వం చేసిన మేలును మరువలేమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. కూటమి ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వంగా ఉంటోందన్నారు.

తాము ఉద్యోగులకు సహకరించినట్టే... ఉద్యోగులు కూడా ప్రభుత్వానికి సహకరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏపీఆర్ఈఐ సొసైటీతో పాటు.. వివిధ సంక్షేమ శాఖల పరిధిలోని రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సంస్థల సొసైటీలు, డీఎస్సీ 2003 టీచర్ల ఫోరంనకు చెందిన ప్రతినిధులు సీఎం చంద్రబాబును కలిశారు.

ముఖ్యమంత్రిని కలిసిన వారిలో గురుకులాల జేఏసీ నాయకులు దామచర్ల మధుసూదన రావు, ప్రభాకర్, రామ్మోహన్ రావు, రమేష్, డీఎస్సీ 2003 ఫోరం ప్రతినిధులు మోపిదేవి శివ శంకర్రావు, గురు బ్రహ్మం, రాజేష్ ఉన్నారు.

## హైస్కూల్ ప్లస్ ఖాళీల భర్తీ ఉమ్మడి జిల్లా స్థాయిలో చేపట్టాలి: నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్) :** హైస్కూల్ ప్లస్ పోస్టుల ఖాళీల భర్తీలో మండల పరిమితి విధించడం లేదా కేవలం మిగులు ఉపాధ్యాయులకు మాత్రమే అవకాశం కల్పించడం సరైన విధానం కాదని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ పేర్కొంది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు కరణం హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాసరావు సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

విద్యార్థుల విద్యా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉమ్మడి జిల్లాలోని అర్హత, ఆసక్తి కలిగిన అన్ని స్కూల్ అసిస్టెంట్ల నుంచి విల్లింగ్‌నెస్ స్వీకరించి హైస్కూల్ ప్లస్ ఖాళీలను భర్తీ చేయాలని వారు కోరారు. సబ్జెక్టుపై పూర్తి పరిజ్ఞానం, తగిన అర్హతలు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులతోనే ఈ పోస్టులను భర్తీ చేయడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు.

ఖాళీల భర్తీ ప్రక్రియను సబ్జెక్టు అవసరం, అర్హత, సీనియారిటీ, విల్లింగ్‌నెస్ ఆధారంగా పారదర్శకంగా నిర్వహించాలని వారు సూచించారు. ఈ విధానం ఉపాధ్యాయులకు న్యాయం చేయడంతో పాటు విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

హైస్కూల్ ప్లస్ ఖాళీల భర్తీపై ఉమ్మడి జిల్లా స్థాయిలో విల్లింగ్‌నెస్ స్వీకరించేలా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తక్షణమే తగిన ఆదేశాలు జారీ చేయాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.

## పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించాలి

- రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్

**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్) :** ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు అధికారంలోకి వచ్చిన వెంటనే పీఆర్సీ అమలు చేస్తామని, డీఏలను సకాలంలో విడుదల చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా పీఆర్సీ అంశంపై స్పందించకపోవడం విచారకరమని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. షరీఫ్ విమర్శించారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించడం, కొన్ని పెండింగ్ బకాయిలు విడుదల చేయడం స్వాగతించదగ్గ విషయమే అయినప్పటికీ, లక్షలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్ అయిన పీఆర్సీపై ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని అన్నారు. వివిధ ఉద్యోగ సంఘాలు ఇప్పటికే నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పీఆర్సీ కమిషన్‌ను నియమించాలని కోరారు.

వాస్తవానికి 12వ పీఆర్సీని 2023 జూలై 1 నుంచే అమలు చేయాల్సి ఉండగా జాప్యం కారణంగా ఉద్యోగులు నష్టపోతున్నారని షరీఫ్ తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే 2028 జూలై 1 నాటికి 13వ పీఆర్సీ సమయం వచ్చి ఒక పీఆర్సీని ఉద్యోగులు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలను దృష్టిలో ఉంచుకుని పీఆర్సీ కమిషన్‌ను తక్షణమే నియమించి న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో సెల్ఫీ పాయింట్ ఆవిష్కరణ




- విద్యార్థులు, పూర్వ విద్యార్థుల అనుబంధానికి కొత్త గుర్తింపు

**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్) :** డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక "ఐ లవ్ డా. ఎన్టీఆర్ యూహెచ్ఎస్" సెల్ఫీ పాయింట్‌ను వైస్ ఛాన్సలర్ డా. పి. చంద్రశేఖర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్య, వైద్యం, పరిశోధన రంగాల్లో విశ్వవిద్యాలయం దేశవ్యాప్తంగా విశిష్ట గుర్తింపు పొందిందన్నారు. ఆ గుర్తింపును మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, సందర్శకులు విశ్వవిద్యాలయంతో తమ అనుబంధాన్ని చిరస్మరణీయంగా నిలుపుకునేందుకు ఈ సెల్ఫీ పాయింట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

విశ్వవిద్యాలయం పట్ల ఆత్మీయత, గర్వాన్ని ప్రతిబింబించేలా సెల్ఫీ పాయింట్‌ను రూపకల్పన చేసినట్లు వైస్ ఛాన్సలర్ పేర్కొన్నారు. అనంతరం అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది కలిసి సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటోలు దిగుతూ ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్, డీన్లు, అధ్యాపకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కష్టపడి చదవండి.... మీ కలలను నెరవేర్చే బాధ్యత నాది!

- సమాజంలో మార్పు కోసం కొందరైనా రాజకీయాల్లోకి రండి
- త్వరలో ఎపి విద్యారంగంలోకి ఎఐ ట్యూటర్‌ని తెస్తాం
- స్కూలు స్థాయి నుంచి ఎఐ శిక్షణ కోసం ప్రణాళికలు సిద్ధం
- షైనింగ్ స్టార్స్ తో మంత్రి నారా లోకేష్ ముఖాముఖి






**తాడేపల్లి (జర్నలిస్ట్ ఫైల్) :** ఈరోజు షైనింగ్ స్టార్స్ కార్యక్రమం సందర్భంగా డ్రీమ్ వాల్స్, గ్రాటిట్యూడ్ వాల్స్ పై విద్యార్థులు రాసిన మాటలు చూశాను, పలువురు విద్యార్థుల మనోగతాలు చాలా స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి. మీరు కష్టపడి చదవండి... విద్యాశాఖ మంత్రిగా మీ కలలను సాకారం చేసేందుకు తమవంతు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. తాడేపల్లి సిఎస్ఆర్ కళ్యాణ మండపంలో విద్య నభ్యసించి గతఏడాది టెన్త్, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను షైనింగ్ స్టార్స్ పేరుతో మంత్రి లోకేష్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా షైనింగ్ స్టార్స్ తో మంత్రి లోకేష్ నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. విద్యార్థులు అద్భుతమైన సలహాలు ఇచ్చారు. మీలో కొంతమంది రాజకీయాల్లోకి రావాలి. అప్పుడే సమాజంలో మార్పు వస్తుంది. నేను రాజకీయాల్లో ఉండటం వల్లే దేశంలో ఏ రాష్ట్రంలోలేని సంస్కరణలు ఎపిలో తెచ్చా. కొంతమంది అయినా రాజకీయాల్లోకి రావాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. కాకినాడకు చెందిన క్రాంతి స్కూలుస్థాయి నుంచే కంప్యూటర్ ఆపరేటింగ్ సిస్టమ్, మోటివేషన్ క్లాసులు, లైబ్రరీలు కావాలన్నారు. రాష్ట్రంలోని అన్ని లైబ్రరీలను ప్రక్షాళన చేస్తున్నాం. పుస్తకాలు చదివితే క్రియేటివిటీ వస్తుంది. మండలం, నియోజకవర్గం, జిల్లా, జోనల్ స్థాయిలో లైబ్రరీలను బలోపేతం చేస్తాం. అమరావతిలో వన్ ఇయర్ లో వరల్డ్ క్లాస్ లైబ్రరీ నిర్మించబోతున్నామని చెప్పారు. అన్నపూర్ణేశ్వరి అనే విద్యార్థి ఎన్‌సిసి, కంప్యూటర్ ల్యాబ్ కావాలన్నారు. త్వరలో ఎఐ ట్యూటర్ ని తెస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకంగా ఒక స్వతంత్ర నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి) స్టేట్ డైరెక్టరేట్‌ను కేంద్రం మంజూరు చేసిందని తెలిపారు.

**తండ్రి కోసం కార్డియాలజిస్టు నవుతా!** కదిరి గవర్నమెంట్ జూనియర్ కాలేజికి చెందిన షేక్ చాందిని మాట్లాడుతూ...991/1000 మార్కులు సాధించి డిస్ట్రిక్ట్ టాపర్ గా నిలిచాను. నా విద్యాభ్యాసానికి లెక్చరర్లు ఫైనాన్సియల్ గా హెల్ప్ చేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం, సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్స్ ఉపయోగపడ్డాయి. ఎంసెట్ మెటీరియల్ ఇచ్చారు. లెక్చరర్లు, పేరెంట్స్ సపోర్టు చేశారు. మా నాన్న హార్ట్ పేషెంట్. ఆయన కోసం కార్డియాలజిస్ట్ కావాలని అనుకుంటున్నాను. నీట్ లో ప్రికోచింగ్ ఇప్పించాలని కోరింది. మంత్రి లోకేష్ స్పందిస్తూ... ఇందుకు సాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలికి చెందిన సిహెచ్ అనన్యశ్రీ మాట్లాడుతూ... మా నాన్న ఎపి మోడల్ స్కూలులో టీచర్. మీరు చూపుతున్న చొరవ కారణంగా ప్రభుత్వ స్కూళ్లు బలోపేతం అవుతున్నాయి. మా ఫ్యామిలీలో అందరూ ప్రభుత్వ స్కూళ్లలో చదువుకొని ఉద్యోగాలు సాధించారు. అందుకే నేను కూడా ప్రభుత్వ స్కూలులోనే చేరా. భవిష్యత్తులో ఐఎఎస్ చదివి... విజన్ 2047 స్వర్ణాంధ్ర సాధనకు నావంతు చేయూతనందించాలన్నది నా సంకల్పం. ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు.

**ఎఐపై స్కూలుస్థాయినుంచే శిక్షణ ఇస్తాం :** నంద్యాల జిల్లా ఆత్మకూరుకు చెందిన షేక్ అనీషా మాట్లాడుతూ... పోటీపరీక్షలకు స్కూలుస్థాయి నుంచి ప్రత్యేకశిక్షణ ఇవ్వాలని కోరారు. ఇందుకు మంత్రి లోకేష్ స్పందిస్తూ... రాబోయే అయిదేళ్లలో 10,11,12 తరగతుల విద్యార్థులు విద్యతో పాటు సమాంతరంగా కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేరయ్యేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు.

నెల్లూరు ప్రభుత్వ గర్ల్స్ హైస్కూలుకు చెందిన షేక్ షకీల మాట్లాడుతూ... మంత్రి నారాయణ కృషితో మా స్కూలు అత్యుత్తమంగా తయారైంది. మీరు విద్యామంత్రి అయ్యాక ప్రభుత్వ స్కూళ్ల బలం ప్రపంచానికి తెలిసిందని అన్నారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ... ఫేజ్-1లో ప్రతి నియోజకవర్గంలో ఒక స్కూలును మోడల్ స్కూలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ప్రకాశం జిల్లా గుంటుపల్లి జడ్పిహెచ్ఎస్ విద్యార్థి పవన్ సాయి మాట్లాడుతూ...స్కూలు స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ కు ప్రిపేర్ కావడానికి దిశానిర్దేశం చేయాలని కోరారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ... ప్రతి ఇండస్ట్రియల్ రెవెల్యూషన్ ఉద్యోగాలు సృష్టిస్తుంది. గత పారిశ్రామిక విప్లవాలతో యూరప్ ఎక్కువ ఉద్యోగాలతో లభించాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎఐ సాంకేతిక విప్లవం రాబోతోంది. పాఠశాలస్థాయిలో ఎఐ ల్యాబ్స్ తోపాటు ఫండమెంటల్స్ పై వర్కవుట్స్ చేస్తున్నాం. ఎఐ వినియోగంపై స్కూలుస్థాయి నుంచే శిక్షణ ఇస్తామని అన్నారు.

**ఏ ఒక్కరూ చదువు మధ్యలో మానొద్దు :** అనంతపురం జిల్లా నార్పల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన మనీష మాట్లాడుతూ... నేను ఎంఇసి గ్రూపు తీసుకున్నా. మా నాన్న చదివించలేకపోతున్నారు, సాయం చేయాలని కన్నీళ్ల పర్యంతమైంది. మంత్రి లోకేష్ స్పందిస్తూ... ధైర్యంగా ఉండు, నీ చదువుకు నేను సాయం చేస్తానని అన్నారు. అంగన్ వాడీ నుంచి హయ్యర్ ఎడ్యుకేషన్ వరకు కుటుంబ పరిస్థితుల ప్రభావంతో చదువు మానుకుంటున్న విద్యార్థులను ట్రాక్ చేస్తున్నాం. ఏ ఒక్క విద్యార్థి చదువు మధ్యలో వదిలేసి బయటకు వెళ్లకూడదు. సిస్టమాటిక్ గా ట్రాక్ చేసి, చేయూతనందించాలన్నది తన ఆలోచనగా మంత్రి చెప్పారు. ప్రకాశంజిల్లా హనుమంతునిపాడు కెజిబివి ఒకేషనల్ విద్యార్థిని భాగ్యం మాట్లాడుతూ... నేను 990 మార్కులతో ఒకేషనల్ లో టాపర్ గా నిలిచాను. టెన్త్ తర్వాత చిన్నతనంలో నాకు పెళ్లిచేశారు. మేం అయిదుగురు ఆడపిల్లలం. టెన్త్ లో చిన్నవయసులో పెళ్లిచేయడంతో చదువు మానేసి ఆరేళ్ల తర్వాత ఇంటర్ ఒకేషనల్ లో చేరి టాపర్ గా నిలిచాను. చదువు జీవితాన్ని మార్చగలదని నమ్మి మళ్లీ కాలేజికి వెళ్లాను. ఇప్పుడు డిగ్రీ చదవాలని అనుకుంటున్నాను, సాయమందించాలని కోరింది.

**నా బలం ఎగ్జిక్యూషన్, క్రిటికల్ థింకింగ్ :** కాకినాడ జిల్లా శంఖవరం ఎపి మోడల్ స్కూలు విద్యార్థిని స్వాతి మీ విద్యార్థి జీవితంలో మరువలేని జ్ఞాపకం ఏమిటని అడగ్గా మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... నేను ఎప్పుడూ బట్టీ కొట్టలేదు. నా బలం అప్లికేషన్, ఎగ్జిక్యూషన్, క్రిటికల్ థింకింగ్ అని అన్నారు. స్వాతి మాట్లాడుతూ.. విద్యార్థుల అవసరాలను గుర్తించి మీరు మద్దతునిస్తున్నారు. సమాజంలో మార్పుకోసం మంచి పాలసీలు తెచ్చేందుకు నేను ఐఎఎస్ కావాలనుకుంటున్నాను.

ప్రభుత్వ జూనియర్ కాలేజిల్లో ఇప్పుడు జెఇఇ, మెయిన్స్ కు ఆన్ లైన్ లో శిక్షణ ఇస్తున్నారు. ఐఐటి కోచింగ్ ఇవ్వాలని కోరారు. తమ గ్రామంలో స్కూలుకెళ్లే రోడ్డు దశాబ్దాలుగా పాడైపోయింది. బాగు చేయించాలని విన్నవించింది. మంత్రి లోకేష్ స్పందిస్తూ... 3,4నెలల్లో రోడ్డు వేయిస్తా. అన్నీ చేయాలనే తపన ఉంది. రిసోర్స్ కు అనుగుణంగా ఒక్కొక్కటిగా చేపడతాం. ప్రస్తుతం స్టేట్ హైవేస్ ని తీసుకున్నాం.

గ్రామీణ రోడ్లపై కూడా దృష్టిసారిస్తామని చెప్పారు. విశాఖ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిజియో థెరపీ విద్యార్థి శ్రీహర్ష మాట్లాడుతూ... డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, టెక్స్ట్ బుక్స్ ఉపయోగకరంగా ఉన్నాయి. నా తండ్రి పెరాలసిస్ తో చిన్నప్పుడు చనిపోయారు. దాంతో హెల్త్ అవేర్ నెస్, ఫిజికల్ వెల్ నెస్ ముఖ్యమని గ్రహించి నేను ఫిజియో థెరపీ కోర్సులో చేరాను. విద్యార్థులకు ఫిజికల్ ఎడ్యుకేషన్ క్లాసుతోపాటు మెంటల్ హెల్త్ అవేర్ నెస్ కూడా కల్పించాలని విజ్ఞప్తిచేశారు.

## బాలుడి ప్రాణాలకు అండగా ఎమ్మెల్యే నసీర్

- కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కు ఎల్ఓసి తెప్పించిన ఎమ్మెల్యే
- పదివేల రూపాయలు స్వయంగా ఆర్థిక సాయం
- బాలుడి ఇంటికి వెళ్లి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రజలకు ఏ చిన్న కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందుండే ఎమ్మెల్యే నసీర్ మరోసారి తన గొప్పతనాన్ని చాటుకున్నారు. కిడ్నీ మార్పిడి కోసం అనుమతులు మంజూరు చేయించి 16 ఏళ్ల బాలుడికి కొత్త జీవితాన్ని ప్రసాదించేందుకు తన వంతు కృషి చేశారు. గుంటూరు నగరంలోని గొలుసు కొండలరావు నగర్ కు చెందిన షేక్ మస్తాన్ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ప్రభుత్వ వైద్యశాలలో నెలరోజులుగా డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఈ క్రమంలో కిడ్నీ సమస్య మరింత పెరగడంతో స్థానిక ప్రభుత్వ వైద్యశాలను ఆశ్రయించాడు. అక్కడ పరీక్షలు నిర్వహించిన వైద్యులు కిడ్నీ మార్పిడి చేయించాలని చెప్పారు. దీనికిగాను 15 లక్షల రూపాయలు ఖర్చవుతుందని తెలియజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన బాలుడి కుటుంబం ఏం చేయాలో అర్థంగాక మూడు రోజుల క్రితం ఎమ్మెల్యే నసీర్ ను కలిశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సీఎం కార్యాలయానికి విషయాన్ని తెలియజేశారు. అక్కడ నుంచి కిడ్నీ మార్పిడికిగాను అనుమతులు మంజూరు చేయించి రూ. 4.05 లక్షల రూపాయలు ఎల్ ఓసీ తెప్పించారు.. సంబంధిత చెక్కును సోమవారం రాత్రి ఎమ్మెల్యే నసీర్ స్వయంగా షేక్ మస్తాన్ ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కిడ్నీ బాధితులు షేక్ మస్తాన్ తల్లి మూడు రోజుల క్రితం మత కార్యాలయానికి వచ్చి విషయాన్ని తెలిపారన్నారు. మధ్యలో రెండు రోజులు సెలవులు ఉన్నప్పటికీ సీఎం కార్యాలయాన్ని సంప్రదించామని చెప్పారు. దీనికిగాను ఎల్ఓసీ తెప్పించి బాధిత కుటుంబానికి అందించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కరు కూడా అనారోగ్యంతో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా షేక్ మస్తాన్ కుటుంబం సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఆలపాటి చొరవతో సీఎం సహాయనిధి చెక్కు అందజేత

- ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.2.01 లక్షల ఆర్థిక సాయం
- తూములూరు మహిళకు చెక్కు అందజేత



**తెనాలి (జర్నలిస్ట్ ఫైల్) :** తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర మండలం తూములూరు గ్రామానికి చెందిన కోనా సీతారావమ్మ వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ. 2,01,852 ఆర్థిక సాయం మంజూరైంది. తెనాలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చొరవతో మంజూరైన ఈ సహాయానికి సంబంధించిన చెక్కును సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సకాలంలో ఆర్థిక చేయూత అందించడంతో వైద్య చికిత్సకు ఎంతో ఊరట లభించిందని కోనా సీతారావమ్మ కుటుంబ సభ్యులు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్, జొన్నాదుల మహేష్, మల్లవరపు విజయ్, ఫణిదపు దుర్గ, రామకృష్ణ, షావుల్, కన్నయ్య, ఉలసి పూర్ణ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ విద్యార్థులతో ఆత్మీయంగా మమేకమైన గుంటూరు జిల్లా ఎస్పీ

- భారతీయ సంస్కృతి, చట్టాలను గౌరవించాలి: ఎస్పీ వకుల్ జిందాల్
- ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో అంతర్జాతీయ విద్యార్థులతో ఆత్మీయ సమావేశం



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్) :** భారతదేశానికి విద్యాభ్యాసం కోసం వచ్చిన అంతర్జాతీయ విద్యార్థులు స్థానిక సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ, అమలులో ఉన్న చట్టాలను తప్పనిసరిగా పాటించాలని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సూచించారు. మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమరావతి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ--ఏపీలో డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన "ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ డాక్యుమెంట్ కాన్ఫర్మెంట్ డే" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వివిధ దేశాల నుంచి వచ్చిన అంతర్జాతీయ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, భారతదేశంలో విద్యాభ్యాసం చేయడం ద్వారా ఉన్నత విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను తెలుసుకునే అరుదైన అవకాశం లభిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యతో పాటు సాంస్కృతిక అవగాహనను కూడా పెంపొందించుకోవాలని సూచించారు.

విద్యార్థులతో ఆత్మీయంగా మమేకమైన ఎస్పీ వారి విద్యాభ్యాసం, భారతదేశంలో ఎదురవుతున్న అనుభవాలు, భవిష్యత్ లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. అంతర్జాతీయ విద్యార్థుల భద్రతకు గుంటూరు జిల్లా పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఎలాంటి సమస్య ఎదురైనా పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, స్థానిక చట్టాలు, సంప్రదాయాలను గౌరవిస్తూ తమ దేశానికీ, భారతదేశానికీ మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ సతీష్ కుమార్, ప్రో-ఛాన్సలర్ పి. సత్యనారాయణ, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, సిబ్బంది, సుమారు 50 మంది అంతర్జాతీయ విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌కు రూ.50 లక్షల విరాళం అందజేసిన ఏపీ స్టార్ హోటల్స్ అసోసియేషన్



**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ స్టార్ హోటల్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కలిసి అన్న క్యాంటీన్ నిర్వహణకు తమ వంతు సహాయంగా రూ. 50 లక్షల విరాళాన్ని అందజేశారు. అసోసియేషన్ తరఫున రూ. 50 లక్షల చెక్కును ముఖ్యమంత్రికి అందించగా, ఈ సందర్భంగా సామాజిక సేవలో భాగంగా ముందుకొచ్చిన అసోసియేషన్ సభ్యులను ముఖ్యమంత్రి అభినందించారు.

ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఏపీ స్టార్ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, హయత్ ప్లేస్ ఛైర్మన్ ఆర్.వి. స్వామి, ఉపాధ్యక్షుడు పవన్ కార్తీక్, కార్యదర్శి సీ. మూర్తి, తాజ్ వివాంత ఛైర్మన్ మలినేని రాజయ్య, మురళీ ఫార్చ్యూన్ హోటల్ ఛైర్మన్ ముత్తవరపు మురళీ, జీఆర్టీ హోటల్స్ అధినేత వి. శరణ్ తదితరులు ఉన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో బీజేపీ కార్యకర్తలు చురుకుగా పనిచేయాలి



- బీజేపీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి ఎన్. మధుకర్

**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)ను పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి ఎన్. మధుకర్ పిలుపునిచ్చారు.

సోమవారం కృష్ణా జిల్లా బీజేపీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఎన్. మధుకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించడంతో పాటు రాబోయే కార్యక్రమాలపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రజాస్వామ్య బలోపేతానికి అత్యంత కీలకమైందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

కొత్త ఓటర్ల నమోదుతో పాటు చిరునామా మార్పులు, పేర్ల సవరణలు, తొలగింపులు వంటి ప్రక్రియల్లో ప్రజలకు పూర్తి సహకారం అందించాలని తెలిపారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఎలాంటి అపోహలకు తావు లేకుండా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. పార్టీ కార్యకర్తలు బూత్ స్థాయిలో చురుకుగా పనిచేసి బీఎల్‌వోలు, బీఎల్ఏలతో సమన్వయం పెంచుకోవాలని, అర్హులైన ఒక్క ఓటరు కూడా నమోదు కాకుండా మిగిలిపోకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ చేపట్టనున్న సంస్థాగత కార్యక్రమాలను కూడా విజయవంతం చేయాలని, బూత్ కమిటీలను మరింత బలోపేతం చేసి పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత విస్తరించే దిశగా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467